


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 82 | బుధవారం 12 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 82 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 WEDNESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00

## ఆలోచనతో రండి..

# పారిశ్రామికవేత్తలు కండి: సీఎం చంద్రబాబు పిలుపు

- కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సీఐఐ సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే టార్గెట్
- గత పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచి పారిపోయాయన్న సీఎం
- 2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ



అమరావతి: యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక యూనిట్లను కూడా సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం పలు జిల్లాల పారిశ్రామికవేత్తలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

**పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని చంద్రబాబు అన్నారు. "ఈ రోజు 99 కంపెనీలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నాం. వీటి ద్వారా రూ.2.65 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. జనవరి నాటికి మరో 70 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే మా లక్ష్యం" అని సీఎం వివరించారు. టెక్నాలజీ భవిష్యత్తును శాసిస్తుందని, అందుకే అమరావతిలో జనవరికి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్, బయో ఫ్యూయెల్ ప్లాంట్ల ఏర్పాటుతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, త్వరలోనే సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు కానున్నట్లు వెల్లడించారు. ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకోనున్నామని, తద్వారా 8 లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం విడిచి పారిపోయారని, పరిశ్రమలు మూతపడ్డాయని చంద్రబాబు విమర్శించారు. "గతంలో పారిశ్రామికవేత్తలు 'ఛలోఛలో' అంటూ రాష్ట్రం నుంచి వెళ్లిపోతే, ఇప్పుడు 'భలేభలే' అంటూ తిరిగి వస్తున్నారు. విశాఖకు గూగుల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో వస్తోంది. ఇదే మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకం" అని అన్నారు.గత పాలకులు పీపీఏలు రద్దు చేసి, విద్యుత్ వాడకుండానే రూ.9 వేల కోట్లు చెల్లించారని, ఆ డబ్బు ఉండి ఉంటే ఎన్నో ప్రాజెక్టులు పూర్తయ్యేవని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ఏ పాలసీ తెచ్చినా దేశంలో మొదట అమలు చేసేది ఏపీనే అని స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తుండగా, మంత్రి లోకేశ్ పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

**సంపద సృష్టి.. ప్రజల భాగస్వామ్యం**

రాష్ట్రంలో సంపద సృష్టించి, అందులో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆలోచనలే ఇప్పుడు ఆస్తి. లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతులు కూడా ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తలుగా మారాలి," అని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించామన్నారు. రామాయపట్నం పోర్టు సమీపంలో బీపీసీఎల్ సంస్థ లక్ష కోట్ల పెట్టుబడితో రిఫైనరీ ఏర్పాటు చేస్తోందని, పోర్టులను అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ఈస్ట్ కోస్ట్ లాజిస్టిక్స్ హబ్‌గా మారుస్తామని తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**వెనుకబడిన ప్రాంతాలకు పెద్దపీట**

వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశ్రమలు, సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "2026 నాటికి వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం. కనిగిరి ఇకపై కనకపట్నం అవుతుంది. కరవు పీడిత ప్రాంతాలైన కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాలకు గోదావరి జలాలను కూడా తీసుకొస్తాం. 2019లో మేం అధికారంలోకి రాకపోవడం వల్లే ఈ ప్రాజెక్టు ఆలస్యమైంది," అని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఇలాంటి కష్టాలు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి ప్రతిపక్ష హోదాపై స్పీకర్ ఏమన్నారంటే..!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం పదకొండు సీట్లు మాత్రమే గెల్చుకున్న వైసీపీ ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కోసం జగన్ కోరుతుండడంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు తాజాగా స్పందించారు. జగన్ కోరికపై రాజ్యాంగ నిపుణులు, మిగతా రాష్ట్రాల స్పీకర్లతో తాను చర్చించానని తెలిపారు. అయితే, నిర్ణీత సంఖ్య కన్నా తక్కువ సీట్లకే పరిమితమైన వైసీపీకి రాజ్యాంగం ప్రకారం ప్రతిపక్ష హోదా ఇచ్చే అవకాశం లేదని వారు చెప్పినట్లు పేర్కొన్నారు.ప్రతిపక్ష హోదాకు అవసరమైన ఎమ్మెల్యేలు వైసీపీకి లేరని, అందుకే ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని స్పీకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కుతుకులూరులో మీడియా ప్రతినిధులతో ఈ వ్యాఖ్యలు చేశారు. కుతుకులూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం, అనపర్తిలో బీటీరోడ్డును స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రారంభించారు.

**అసెంబ్లీకి రావాలంటూ జగన్ కు హితవు..**

బయట మైకులు పట్టుకుని మాట్లాడడం కాదు, అసెంబ్లీకి వచ్చి



మాట్లాడాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కు స్పీకర్ అయ్యన్న పాత్రుడు హితవు పలికారు. సభలో ఆయనకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తామని చెప్పారు. జగన్ పాలనలో తనను అరెస్టు చేయించిన విషయం గుర్తుచేస్తూ.. "నన్ను అరెస్టు చేయించిన జగన్ కు ఇప్పుడు అధ్యక్షా అనడానికి నోరు రావడంలేదు. అందుకే ఆయన అసెంబ్లీకి రావడంలేదు. అసెంబ్లీ ఓ దేవాలయం. అందులో నేను పూజారిని మాత్రమే" అని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు...

# హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు: పవన్ కల్యాణ్

అమరావతి: సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5



కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు. "సనాతనుల మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించడమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలి. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయ పడ్డారు.అంతకుముందు, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. "పాలు లేని కల్తీ నెయ్యిలో మతోన్మాదాన్ని కలపకుండా, కల్తీ రాజకీయం చేయకుండా ఇప్పటికైనా తప్పు చేసిన వాడిని శిక్షించే పని చూడండి" అంటూ ట్వీట్ చేశారు.

# కల్తీ నెయ్యి కేసు... వైవీ సుబ్బారెడ్డికి సిట్ నోటీసులు



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 13వ తేదీన తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో స్పష్టంగా పేర్కొంది.వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా పదవిలో ఉన్న సమయంలోనే శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, దర్యాప్తును వేగవంతం చేసింది. కేసులో కీలక ఆధారాలు సేకరించే పనిలో భాగంగా ఇప్పుడు కీలక వ్యక్తులను విచారించడంపై దృష్టి సారించింది.ఇప్పటికే ఈ కేసులో భాగంగా దర్యాప్తు అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కొంతమంది అధికారులు, నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను కూడా విచారించింది. ఇప్పుడు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వైవీ సుబ్బారెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఆయన ఇచ్చే వాంగ్మూలం ఈ కేసులో అత్యంత కీలకంగా మారనుంది.

# ఎర్రకోట పేలుళ్ల సూత్రధారులను వదిలిపెట్టం: భూటాన్ నుంచి మోదీ హెచ్చరిక


**ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారులో భారీ పేలుడు: భూటాన్ పర్యటన నుంచే తీవ్రంగా స్పందించిన ప్రధాని**

**బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంటుందని భరోసా**



న్యూఢిల్లీ : ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. ఈ దారుణానికి పాల్పడిన కుట్రదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. నిన్న సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 9 మంది మరణించగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు రోజుల పర్యటన నిమిత్తం భూటాన్‌లో ఉన్న ప్రధాని మోదీ... థింపూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ పేలుళ్ల వెనుక ఉన్న కుట్రను మన దర్యాప్తు సంస్థలు ఛేదిస్తాయి. సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ న్యాయస్థానం ముందు నిలబెడతాం" అని మోదీ స్పష్టం చేశారు.ఢిల్లీ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చానని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "నిన్న సాయంత్రం జరిగిన ఈ భయానక ఘటన అందరినీ విషాదంలోకి నెట్టింది. బాధిత కుటుంబాల దుఃఖాన్ని నేను అర్థం చేసుకోగలను. ఈ కష్ట సమయంలో యావత్ దేశం వారికి అండగా నిలుస్తుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న అన్ని ఏజెన్సీలతో తాను రాత్రంతా టచ్‌లోనే ఉన్నానని ప్రధాని వెల్లడించారు.

# మంగళగిరిలో మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్



అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన 72వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను వివరిస్తూ ప్రజలు, కార్యకర్తలు అందించిన వినతిపత్రాలను ఆయన స్వీకరించారు. కొన్ని కీలకమైన సమస్యలపై లోకేశ్ అక్కడికక్కడే స్పందించి, వాటి పరిష్కారం కోసం తన సిబ్బందికి, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించి, వారికి అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందిన ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి, న్యాయమైన పరిష్కారం అందిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. మంత్రి నుంచి హామీ లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా లో ఆకస్మిక తనికీలు నిర్వహించిన ఏపీ రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్ గంజిమాల దేవి



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని ఏపీ రాష్ట్ర ఫుడ్ కమీషన్ మెంబర్ గంజిమాల దేవి తెలిపారు. బాపట్ల, వేటపాలెం చిన్నగంజాం మండలాలలో ఆమె మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పాడిసన్ పేట విలేజ్, బాపట్ల మండలం చౌక ధర దుకాణం పరిశీలించారు. కొండుబోట్లపాలెం గ్రామంలోనూ చౌక ధర దుకాణం పరిశీలించారు. భరత్ నగర్ కాలనీ, కోండ్బాట్లపాలెంలోని అంగన్వాడీ కేంద్రం పరిశీలించారు. లబ్ధిదారులకు సరుకులు ఏమి ఇవ్వడం లేదని కార్యకర్తకు మెమో ఇవ్వాలన్నారు. కొమ్మరెత్తి వెంకయ్య అండ్ కోటమ్మ మెమోరియల్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ , కొండుబాట్లపాలెం విలేజ్ బాపట్ల మండలం రాగిజావ పిండి ఉడకలేదు. పిల్లలందరూ తాగడం లేదు. కొంతమంది విద్యార్థులు మధ్యాహ్నం లంచ్ బాక్స్ తెచ్చుకుంటున్నారు. నాణ్యత లేక పోవడంతోనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హెచ్ఎం కి షోకాస్ నోటీస్ ఇవ్వాలన్నారు. ఏ జీ కాలేజ్ రోడ్డులోని సరస్వతి స్మారక గవర్నమెంట్ గర్ల్స్ యూపీ స్కూల్ లో 548 విద్యార్థినీలకు గాను 259 మంది విద్యార్థినిలు మాత్రమే స్కూల్లో మధ్యాహ్నం భోజనం తీసుకుంటున్నారు. హెచ్ఎం కి షోకాస్ నోటీస్ ఇవ్వాలన్నారు. అక్బర్ పేట అంగన్వాడి కేంద్రం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల, మున్సిపల్ యుపి స్కూల్, కొండుబోట్ల పాలెం ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. వేటపాలెం మండలంలోని ఎం జె ఏ బి సి డబ్ల్యూ ఆర్






బాలుర పాఠశాల, అంగన్వాడి కేంద్రం, చిన్నగంజాం మండలం సంతరావూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రం పరిశీలించారు. టీచర్ ధనలక్ష్మి షోఖాజ్ నోటీస్ ఇవ్వాలన్నారు. ఆయన వెంట మహిళ సీసీ సంక్షేమ శాఖ పి డి రాధా మాధవి, తదితరులు ఉన్నారు.

## 'మనో బంధు' స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టడం అభినందనీయం:ఎస్పీ బి.ఉమామహేశ్వర్




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : మానసిక రుగ్మతల తో బాధపడుతూ వీధుల్లో నిరాశ్రయులుగా సంచరించే వారిని గుర్తించి, వారికి వైద్య సేవలు అందించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించే సేవా కార్యక్రమాన్ని 'మనో బంధు' స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టడం అభినందనీయమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తుల కోసం 'మనో బంధు' సంస్థ నిర్వహించనున్న రెస్క్యూ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఎస్పీ మానసిక సమస్యలతో బాధపడే నిరాశ్రయులను గుర్తించి వారికి సహాయం అందించడంలో 'మనో బంధు' సంస్థ చేస్తున్న కృషి ఎంతో ప్రేరణాత్మకమైనదన్నారు. రోడ్ల పక్కన, పబ్లిక్ ప్రదేశాల్లో తిరుగుతున్న మానసిక రుగ్మతల బాధితులను గుర్తించి వారికి వీలైనంత త్వరగా సహాయం అందించడానికి పోలీసు అధికారులు, సిబ్బంది కూడా సహకరిస్తారని తెలిపారు. అక్టోబర్ 23 నుండి నవంబర్ 18 వరకు కొనసాగనున్న ఈ రెస్క్యూ డ్రైవ్‌కు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి మానసిక రోగుల గురించి సమాచారం ఉంటే వెంటనే 'మనో బంధు' సంస్థకు అందించడం జరుగుతుందన్నారు. ఇలాంటి వారిని రక్షించడం, వారికి తగిన వైద్య సేవలు, ఆహారం, వసతి కల్పించడం, చివరికి వారి కుటుంబాలతో తిరిగి కలపడం ఎంతో మానవతా సేవ అని ఎస్పీ చెప్పారు. 'మనో బంధు' సంస్థ సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి చేస్తున్న ఈ ప్రయత్ని అందరూ ప్రోత్సహించాలని, పోలీసు శాఖ తరఫున సహకారం అందిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 'మనో బంధు' ప్రతినిధులు బాల సురేష్, నారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మెన్ బి.ఎస్. నారాయణ భట్ట్, 'ఫోరం ఫర్ బెటర్ బాపట్ల' కన్వీనర్ డాక్టర్ పి.సి. సాయిబాబు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని జిల్లా ఎస్పీ శ్రీ బి ఉమామహేశ్వర్ ఐపిఎస్ గారు తెలిపారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశపు తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137వ జయంతిని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారు ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు భారత స్వాతంత్ర్యం పోరాట చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయ నాయకుడని పేర్కొన్నారు. ఆయన గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల వంటి స్వాతంత్ర్య సంగ్రామాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దాదాపు 10 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవిస్తూ దేశ స్వాతంత్ర్యనికి తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. మౌలానా ఆజాద్ గారు 1888 నవంబరు 11న మక్కాలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్యం తరువాత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి భారత విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారన్నారు. వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, బాలికా విద్యా ప్రోత్సాహం మరియు వృత్తి విద్యా అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రదానం చేసిందని, ప్రతి సంవత్సరం నవంబర్ 11న ఆయన జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం"గా దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ఏవో బి. శ్రీనివాసరావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్.అహ్మద్ జానీ, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, అడ్మిన్ ఆర్.ఐ షేక్.మౌలుద్దీన్, తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు.

## "మంథా" తుఫాన్ విధ్వంసం... కేంద్ర సహాయం ఎక్కడ?

### రైతులు, మత్స్యకారులు నష్టాల్లో మునిగితేలుతుండగా - రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం?



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : తుఫాన్ "మంథా" ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు, పశుపోషకులు, మత్స్యకారులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ నష్టం లెక్కింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ మెరుగు నాగార్జున ఆధ్వర్యంలో బాపట్ల, చీరాల, రేపల్లె వైఎస్సార్సీపీ కన్వీనర్లు కోన రఘుపతి, కరణ వెంకటేష్, డాక్టర్ ఈవూరు గణేష్ కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్‌కు లేఖ సమర్పించారు.

వీరు కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి పసుమి బాసు గారికి పంపిన ఆ లేఖలో ‚ తుఫాన్ "మంథా" కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన విధ్వంసానికి తక్షణ కేంద్ర సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 15 లక్షల ఎకరాల పంటలు నాశనం!

వైఎస్సార్సీపీ నేతలు వివరించిన ప్రకారం, "మంథా" తుఫాన్ వల్ల దాదాపు 15 లక్షల ఎకరాల పంటలు నష్టపోయాయి.

ఇందులో ‚

- -8 లక్షల ఎకరాల వరి,
- -1.14 లక్షల ఎకరాల పత్తి,
- -1.15 లక్షల ఎకరాల వేరుశనగ,
- -2 లక్షల ఎకరాల మక్కజొన్న,
- -1.9 లక్షల ఎకరాల తోటపంటలు (అరటి, పండ్ల తోటలు, కూరగాయలు) దెబ్బతిన్నాయని లేఖలో పేర్కొన్నారు.

రైతులు పంటలతో పాటు ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేకలు, కోళ్లు వంటి పశువులను కోల్పోయారు. కానీ అధికార లెక్కల్లో ఈ నష్టం "తక్కువగా చూపించబడిందని" నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆక్వా రంగం కుప్పకూలిందితీరప్రాంతాల్లోని ఆక్వాకల్చర్ రంగం పూర్తిగా దెబ్బతిన్నదని, 50,000 ఎకరాల చెరువులు మురుగుతో నిండిపోయి చేపల మరణాలు సంభవించాయని తెలిపారు."మత్స్యకారులు మూడు వారాలుగా సముద్రంలోకి వెళ్లలేకపోతున్నారు... పడవ లు, వలలు ధ్వంసమయ్యాయి... అయినా ప్రభుత్వం ఎక్కడుంది?" అని ప్రశ్నించారు.రైతులకు బీమా రక్షణ లేకుండా చేసిందెవరు?వైఎస్సార్సీపీ నేతలు ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు"మా ప్రభుత్వం (2019-24) కాలంలో 84.8 లక్షల మంది రైతులు ఉచిత పంట బీమా కింద కవరయ్యారు, 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్ల పరిహారం అందించబడింది. కానీ ఇప్పుడు రైతులు తమ జేబు నుంచే బీమా ప్రీమియం చెల్లించుకోవాల్సిన పరిస్థితి! ఇది ఏ రకం పరిపాలన?" అని ప్రశ్నించారు.

నష్టం లెక్కింపు పై అనుమానాలు

ప్రభుత్వం 24 గంటల్లో లెక్కింపు పూర్తి చేయాలన్న ఆదేశం ఇచ్చినందున సరైన ఫీల్డ్ వెరిఫికేషన్ జరగలేదని లేఖలో పేర్కొన్నారు."గ్రామాలకెళ్లి పంటలు చూశామంటే వాస్తవ నష్టం భయంకరంగా ఉంది. కానీ లెక్కల్లో మాత్రం చిన్నసమాచారం మాత్రమే చూపించారు. రైతులకు సరైన పరిహారం రాదన్న భయం ఉంది" అని వారు పేర్కొన్నారు.

కేంద్రం జోక్యం అవసరం

కేంద్ర బృందం భూస్థాయిలో విచారణ జరిపి, నిష్పాక్షికంగా నష్టాన్ని అంచనా వేసి, తగిన కేంద్ర సహాయం వెంటనే అందించాలని వైఎస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేశారు.

"తుఫాన్ మంథా" తర్వాత రైతులు, మత్స్యకారులు, పశు పోషకులు జీవనోపాధి కోసం పోరాడుతున్నారు. వారిని ఆదుకోవడం కేంద్రం మరియు రాష్ట్రం రెండు ప్రభుత్వాల బాధ్యత" అని వారు లేఖలో పేర్కొన్నారు.

## బాపట్ల మెడికల్ కాలేజీపై వైసిపి అవాస్తవ ప్రచారాలు: పిపిపి పద్ధతి ప్రజల ప్రయోజనాల కోసమే: బంగారు బాబు

### కూటమి నాయకుల బాపట్ల పర్యటనలో ఘాటు వ్యాఖ్యలు: "బాపట్ల ప్రజల పాపమేమిటి?"



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : బాపట్ల మెడికల్ కాలేజీ నిర్మాణం పట్ల ప్రభుత్వం తీసుకున్న పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానాన్ని తప్పుగా అర్థం చేసుకుని అవాస్తవాలు ప్రచారం చేస్తున్న వైసిపి నేతలను తీవ్రంగా తప్పుబడుతూ, "ప్రజలు అసత్యాలకు లోనవ్వకండి" అని బాపట్ల జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు బంగారు బాబు విజ్ఞప్తి చేశారు.ఈరోజు బాపట్ల మెడికల్ కాలేజీ ప్రాంగణాన్ని సందర్శించిన కూటమి నాయకులు ‚ "ప్రజలకు నిజాలు తెలియాలి, రాజకీయ ప్రయోజనాల కోసం భయాందోళన కలిగించడం సరైంది కాదు" అంటూ స్పష్టంచేశారు."ప్రజల్లో భయభ్రాంతులు సృష్టించే ప్రయత్నం"బంగారు బాబు మాట్లాడుతూ, "ఇటీవలి కాలంలో పిపిపి విధానాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కాలేజీని అమ్మేస్తారు, పేదలకు వైద్యసేవలు అందవని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోటి సంతకాల స్వీకరణ పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. కానీ నిజానికి పిపిపి విధానం అనేది ప్రజా అవసరాలను తీర్చేందుకు రూపొందించిన ఆధునిక అభివృద్ధి పద్ధతి. ప్రభుత్వమే ఆధిపత్యం కొనసాగిస్తూ, ప్రైవేట్ సంస్థల సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవ డం దాని లక్ష్యం. దీనిలో ఎటువంటి అన్యాయం జరగదని ప్రజలు తెలుసుకోవాలి" అని ఆయన వివరించారు."ప్రాజెక్టులు మొదలై ఆగిపోయిన దుస్థితి"అదే సమయంలో ఆయన గత ప్రభుత్వంపై కూడా విరుచుకుపడ్డారు."2020లో 17 మెడికల్ కాలేజీలను ఆన్లైన్ ద్వారా ప్రారంభించిన ప్రభుత్వం 2021 మేలో భూమిపూజలు చేసింది. 2023 డిసెంబర్ నాటికి 500 పడకలు, 100 మెడికల్ సీట్లు ఇవ్వాలని హామీ ఇచ్చి ఎన్నికల్లోకి వెళ్లింది. కానీ ఆ తరువాత కాలేజీ పనులు మధ్యలో ఆగిపోయాయి. ప్రభుత్వ నిధులు సరైన విధంగా వినియోగం కాలేదు. కేంద్రం నుంచి వచ్చిన సహకారం సగం మాత్రమే ఉపయోగించారు. రాష్ట్రంలోని ఐదు కాలేజీలు ‚ ముఖ్యంగా పులివెందుల, పుట్టపర్తి వంటి ప్రాంతాల్లో 90 శాతం పనులు పూర్తి అయ్యాయి. కానీ బాపట్ల కాలేజీ మాత్రం ఇంకా అర్ధాంతరంగా ఉంది. పులివెందుల చేసుకున్న పుణ్యమేమిటి? బాపట్ల ప్రజలు చేసుకున్న పాపమేమిటి?" అని ఆయన ప్రశ్నించారు."ప్రజలకు నిజాలు తెలియాలి""ప్రతిపక్షాల గురించి మాట్లాడటమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరం. బాపట్ల ప్రజలకు పిపిపి విధానం వల్ల కలిగే లాభాలు వివరించడానికి, నిజం తెలియజేయడానికి కూటమి నాయకులు ఈరోజు ఇక్కడికి వచ్చారు" అని బంగారు బాబు తెలిపారు.అతను చెప్పినదేమిటంటే ‚ "బాపట్ల కాలేజీ పిపిపి పద్ధతిలో పూర్తవడం వలన ఇక్కడి విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి, ప్రజలకు వైద్యసేవలు చవకగా లభిస్తాయి. ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాం.""వైసిపి అవాస్తవాలు ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం"బంగారు బాబు అభిప్రాయపడ్డారు ‚"ప్రస్తుతం వైసిపి నేతలు పిపిపి అన్నదే ప్రైవేటీకరణ అని ప్రచారం చేస్తున్నారు. కానీ అదే విధానంలో దేశంలోని అనేక రాష్ట్రాలు ప్రజా ఆరోగ్య వ్యవస్థలను విజయవంతంగా నడుపుతున్నాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వైసిపి భయపెట్టే ప్రచారం చేస్తోంది. ప్రజలు ఇలాంటి అసత్య ప్రచారాలకు మోసపోవద్దు. కూటమి ప్రభుత్వం బాపట్ల ప్రజలకు న్యాయం చేస్తుంది" అని హామీ ఇచ్చారు.నాయకుల పర్యటనకు ప్రజల సానుకూల స్పందనబాపట్ల మెడికల్ కాలేజీ ప్రాంగణంలో కూటమి నాయకుల పర్యటనకు స్థానిక ప్రజలు, విద్యార్థులు, వైద్య వర్గాలు విశేషంగా హాజరయ్యారు. ప్రాంతీయ నేతలు ప్రజల్లో పిపిపి విధానం ప్రయోజనాలను వివరించారు. పర్యటనలో పలువురు కూటమి నాయకులు, బీజేపీ జిల్లా కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐక్యతా సూత్రంతో "ఏక్ భారత్ - ఆత్మ నిర్భర్ భారత్"



రాయల్ జర్నలిజం(బాపట్ల) నవంబర్ 11 : సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర యువతలో స్ఫూర్తి నింపనున్నదని మై భారత్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి అన్నారు. సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్ర - బాపట్ల జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహణ సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని వి.సీ హాల్లో మై భారత్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విభజిత భారతదేశాన్ని ఐక్యతా సూత్రంతో "ఏక్ భారత్ - ఆత్మ నిర్భర్ భారత్" నినాదంతో భారతదేశం ఏకతాటిపై నిలబడేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని రూపొందించారని ఆమె అన్నారు. యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్ ద్వారా వికసిత్ భారత పాదయాత్రలు అనే జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయిలో, దేశ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్ర బాపట్ల జిల్లా లో ఈనెల 13వ తేదీన ఉదయం 9:30 నిమిషాలకు స్థానిక మున్సిపల్ హైస్కూల్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగి అక్కడ మానవహారం నిర్వహిస్తున్నట్లు మై భారత్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దేశ యువతలో దేశభక్తి, పౌర బాధ్యత, ఐక్యత భావాలను పెంచేందుకు రూపొందించినట్లుగా ఆమె తెలిపారు.సర్దార్ ఏ150 ఐక్యత పాదయాత్రను దేశవ్యాప్తంగా 2025 అక్టోబర్ 6న యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధికారికంగా %ఖ%సర్దార్ ఏ 150 యూనిటీ ర్యాలీని ప్రారంభించిందని, ఈ కార్యక్రమం భారత ఐరన్ మెన్ గా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ఆయన జాతి ఐక్యతకు చేసిన అద్భుత కృషికి స్మారకంగా నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు. 2025 అక్టోబర్ 6న యువజన వ్యవహారాల మరియు క్రీడల కేంద్రమంత్రి డాక్టర్ మాన్సుఖ్ మాండివియా " మై భారత్" పోర్టల్ ద్వారా సర్దార్ఏ150 యొక్క డిజిటల్ దశను ప్రారంభించారని మై భారత్, ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి తెలిపారు. మై భారత్ పోర్టల్ ద్వారా ప్రారంభించిన సర్దార్ఏ150 యూనిటీ కాంపెయిన్ లో భాగముగా సోషల్ మీడియా రీల్ పోటీ, వ్యాసరచన పోటీ మరియు సర్దార్ఏ150 యువ నాయకుల కార్యక్రమం లో పాల్గొని ఎంపికైన 150 మంది విజేతలుకు, జాతీయ పాదయాత్రలో పాల్గొనే అవకాశం కలుగుతుందని తెలిపారు. మై భారత్ పోర్టల్ నవంబర్ 25వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని యువత https://mybarath.gov.in/pages/unity_march పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని వివరాలు పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.యువత ఈ చారిత్రక కార్యక్రమంలో భాగస్వాములై, ఏకతా %-% ఆత్మనిర్భర్ %-% వికసిత్ భారత్ సాధనలో తమ స్ఫూర్తిదాయక పాత్రను చాటుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి కె.వి రామకృష్ణ, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ సోమేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ..

**భీమవరం** : కార్తీక మాసం 21 వరోజు సందర్భంగా మంగళవారం గునుపూడి పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో శ్రీ ఉద్ద రాజు అచ్చుత వర్మ శ్రీనివాస రాజు , వెంకట పృథ్వీ రాజు , వెంకట సాయి ప్రతాప్ వర్మ భీమవరం వాస్తవ్యులుచే లక్షపత్రి పూజ నిర్వహించారు. శ్రీ స్వామివారికి ఏకాదశి వార మహా రుద్రాభిషేకం అనంతరము లక్ష బిల్వార్చన రుద్ర హోమం కార్యక్రమములు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమములు చెరుకూరి రామకృష్ణ ఆధ్వర్యంలో చాలా వైభవముగా జరిగాయి ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ చింతలపాటి బంగార్రాజు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అర్చకులు చెరుకూరి రామకృష్ణ కందుకూరి సోమేశ్వరరావు మరియు భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి 1 గంటలో రూ:4లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి

**నూజివీడు**



నూజివీడు నియోజకవర్గం నూజివీడు మండలం దిగవల్లి గ్రామానికి చెందిన తన్విష్ కుటుంబానికి సుమారు. రూ. 4లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు తాము ఒక ప్రవేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత ఆర్థిక సహాయం మంజూరు చేయమనిమంత్రి వర్యులను అడుగగా మంత్రివర్యులు తక్షణమే స్పందించి ఒక్క రోజుకే చెక్కును మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. నియోజకవర్గానికి చెందిన పలువురు గతంలో వైద్యం చేయించుకొని ఉన్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోవచ్చని అన్నారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు,నిపుణులైన సిబ్బంది, అందుబాటులో ఉన్నారని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు.రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి తహశీల్దార్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇల్లు ఒకే రోజు గృహప్రవేశాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11 : ప్రభుత్వ లేఅవుట్ లలో లబ్ధిదారులు నిర్మించుకున్న పక్కా గృహప్రవేశాలు వేడుకగా జరపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇల్లు ఒకే రోజు గృహప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో వేడుకలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. తీర ప్రాంతాలలోని ప్రతి గృహానికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక గ్రామానికి 10 మరుగుదొడ్లు మంజూరు చేయించి, నిర్మించేలా అధికారులు చూడాలన్నారు. స్వచ్ఛ భారత్ పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకు మంజూరు అయిన 46 సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలన్నారు. పట్టణ ప్రాంతాలలో సామాజిక మరుగుదొడ్ల అవసరతను గుర్తించి తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలన్నారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణ సమర్ధంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలన్నారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి, మార్పు దిశగా అధికారులు నడవాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద మంజూరైన పనులను అధికారులు రెండు వారాలలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం కింద ఎంపికైన 56 గ్రామాలలో 40 శాతానికి పైగా ఎస్సీ జనాభా ఉన్నట్లు చెప్పారు. ఆయా గ్రామాలు అభివృద్ధి జరగాలంటే గ్రామస్థాయి అభివృద్ధి ప్రణాళిక విధిగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రూ.2.80 కోట్ల నిధులు మంజూరు కాగా, ఆ పనులలో పురోగతి లేక పోవడం ఏమిటని ప్రశ్నించారు. నలుగురికి మంచి చేయాలనే తాత్పర్యంతో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలన్నారు. ఇందు కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ఎంపీడీవోలు సెలవు పెట్టాలంటే తప్పనిసరిగా కలెక్టర్ అనుమతి పొందాలన్నారు. అధికారులలో క్రమశిక్షణ ఉండాలి,



బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రణాళికపై తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజ దిబోరా, డి ఎల్ డి ఓ పద్మ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# అక్షర్ విద్యా భవన్‌లో ఉచిత నేత్ర పరీక్ష శిబిరం




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 11: అక్షర్ విద్యా భవన్ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత నేత్ర పరీక్ష శిబిరం నిర్వహించారు. షణ్ముక నేత్రాలయ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో నేత్ర వైద్యులు డా. కార్యంపూడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో సిబ్బంది రాజేష్, ఇందిర కృషితో విద్యార్థుల కంటి పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సుమారు 30 మంది విద్యార్థుల్లో చూపు సంబంధిత సమస్యలు గుర్తించి వారికి తగిన వైద్య సూచనలు అందజేశారు. శిబిరానికి సెంటిస్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ప్రాయోజకత్వం వహించింది. కంపెనీ ప్రతినిధులు వెంకట నారాయణ, జగదీశ్ పాల్గొని విద్యార్థులతో మమేకమై వారి ఉత్సాహాన్ని అభినందించారు .కార్యక్రమంలో భాగంగా కంపెనీ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డా. వెంకటేశ్వర్లు కంటి సంరక్షణ, శుభ్రత, సరైన వ్యాయా మాల ప్రాధాన్యతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం ఇచ్చారు.పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు గారు డాక్టర్ వెంకటేశ్వర్లును శాలువా, మొమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రత్నమాల, ఉపాధ్యాయురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.




# మౌలానా అబ్దుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు, ఐ.పి.ఎస్,,

విజయవాడ సెంట్రల్ నవంబర్ 11 - స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబ్దుల్ కలాం అజాద్, పుట్టిన రోజు సందర్భంగా ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు, ఐ.పి.యస్. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, స్మరించుకోవడం జరిగింది. అనంతరం డిప్యూటీ పోలీసు కమిషనర్ కృష్ణకాంత్ పాటిల్, ఐ.పి.ఎస్. నివాళులు అర్పించి, స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మన దేశంలో విద్యా అభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్, ఆయన జన్మదినం సందర్భంగా నవంబర్ 11న మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని, జరుపుకుంటున్నామన్నారు. ఈయన విద్యారంగానికి చేసిన సేవలకు గుర్తుగా 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించిందని, 2008 సం నుండి భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుతుందని తెలిపారు. మౌలానా అబుల్ కలాంఆజాద్, భారత స్వాతంత్ర్య సమర ముఖ్యనాయకులలో ఒకరని, ప్రఖ్యాత పండితుడు, కవి అని, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావీణ్యుడు అని, భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ తో పాటు డిప్యూటీ పోలీసు కమిషనర్ కృష్ణకాంత్ పాటిల్, ఐ.పి.ఎస్, సి.ఎస్.బి. సి.సి.ఆర్.బి. సి.పి.ఓ.అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు...



# నార్కట్‌పల్లి: డాక్టర్ల నిర్లక్ష్యంతో బాలింత మృతి.. హాస్పిటల్‌కు రూ. కోటి జరిమానా



హైదరాబాద్: వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిన కేసులో నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పునిచ్చింది. కామినేని హాస్పిటల్ వైద్యుల తప్పిదం కారణంగా మరణించిన స్వాతి అనే బాలింత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఇందులో 90 లక్షలు బిడ్డ పేరున, 10 లక్షలు తండ్రికి చెల్లించాలని, అదనంగా లక్ష రూపాయల జరిమానా కూడా విధించింది. నెల రోజుల్లో చెల్లించకపోతే వడ్డీతో సహా చెల్లించాలని ఫోరం స్పష్టం చేసింది.నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలోని కామినేని హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంపై జిల్లా వినియోగదారుల ఫోరం సంచలన తీర్పును వెలువరించింది. వైద్యుల తప్పిదం కారణంగా ఓ బాలింత మరణించిన కేసులో మృతురాలి కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించాలని ఫోరం ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన అస్నాల స్వాతి డెలివరీ కోసం 2018 జూలై 13న కామినేని హాస్పిటల్‌లో చేరింది. డాక్టర్లు ఆమెకు అనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీశారు. అయితే, మరుసటి రోజు ఉదయం 9:15 గంటల వరకు కూడా స్వాతికి స్పృహ రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది. డాక్టర్లను ప్రశ్నించగా, మత్తుమందు డోస్ సరిపోకపోవడంతో రెండో డోస్ ఇచ్చామని అందుకే స్పృహ రావడానికి ఆలస్యం అవుతుందని సమాధానం ఇచ్చారు. కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో వారు ఆసుపత్రికి వచ్చి నిలదీశారు. ఈ సమయంలోనే స్వాతిని ఐసీయూలోకి తరలించారు. 14వ తేదీ ఉదయం స్వాతి ఉన్న బెడ్ అంతా రక్తంతో నిండిపోవడాన్ని చూసి ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రశ్నించగా.. ఆమె కోమాలోకి వెళ్లిందని వంద మందిలో ఒకరికి ఇలా జరుగుతుందని డాక్టర్లు చెప్పారు. ఆ తర్వాత ఉదయం 9:15 గంటలకు స్వాతి భర్త క్రాంతికుమార్‌తో 'హైరిస్క్' పేపర్‌పై సంతకం చేయించుకుని సుమారు గంటన్నర తర్వాత ఆమె చనిపోయినట్లు ప్రకటించారు.దీంతో కామినేని డాక్టర్లు మాధవి, సునీతా మిశ్రా, ప్రసాద్, మారుతి సహా ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే స్వాతి మరణించిందని ఆరోపిస్తూ ఆమె భర్త క్రాంతికుమార్, తండ్రి సత్యనారాయణ.. అడ్వకేట్ మేరెడ్డి నర్సింహారెడ్డి ద్వారా నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. కేసును పూర్తిస్థాయిలో విచారించిన ఫోరం కామినేని డాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా ఉందని నిర్ధారించింది. ఈ మేరకు బాధిత కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. పరిహారంలో రూ. 90 లక్షలను స్వాతి కుమారుడు దేవాన్ష్ శౌర్య పేరున జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయాలని మిగతా రూ. 10 లక్షలను స్వాతి తండ్రి సత్యనారాయణకు చెల్లించాలని ఆదేశించింది. అదనంగా రూ. లక్ష ఫైన్‌ను కూడా బాధిత కుటుంబానికే చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ పరిహారం మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించాలని, లేదంటే 9 శాతం వడ్డీని కలిపి చెల్లించాల్సి ఉంటుందని ఫోరం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# శబరిమలకు అద్దె బస్సులు.. సౌకర్యాలు, ఛార్జీల వివరాలు ఇవే.. వారికి మాత్రం పూర్తి ఉచితం




హైదరాబాద్: శబరిమల యాత్రకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ 200 ప్రత్యేక బస్సులను నడపనుంది. వివిధ రకాల బస్సుల్లో కిలోమీటరు చొప్పున ఛార్జీలు నిర్ణయించారు. గురుస్వామి పేరుతో బుక్ చేసుకుంటే డిస్కౌంట్లు లభిస్తాయి. లగేజ్ అటెండెంట్లు, వంట మాస్టర్లకు సీట్లు లేకండా ఉచిత ప్రయాణం కల్పించారు.తెలంగాణ నుంచి చాలా మంది భక్తులు శబరిమల కు వెళ్తుంటారు. అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు.. శబరిమల చేరుకొని స్వామిని దర్శించుకుంటుంటారు. కొందరు వ్యక్తిగత వాహనాలు వెళితే.. మరికొందరు ట్రైన్లు, ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణాలు చేస్తుంటారు. ట్రైన్లలో రద్దీ ఉంటుండగా.. ప్రైవేటు ట్రావెల్స్ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (%u+ూ=ుజ%) ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి మొత్తం 200 బస్సులను నడపాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అన్ని డిపోల నుంచి కనీసం రెండు బస్సులను శబరిమల ప్రత్యేక సేవలకు కేటాయించాలని అధికారులకు సర్క్యులర్ జారీ చేసింది. అద్దె పద్ధతిలో సుమారు లక్ష మంది భక్తులకు రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ లక్ష్యంగా పెట్టుకుంది. భక్తుల సౌకర్యార్థం ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని వంటి వివిధ రకాల బస్సులను ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది.ఆర్టీసీ ఈ ప్రత్యేక బస్సులకు సంబంధించి 'స్పెషల్ హైర్ టారిఫ్'లను ఖరారు చేసింది. బస్సు రకం, ప్రయాణ దూరాన్ని బట్టి కిలోమీటరుకు ఛార్జీలు ఉంటాయి. అదనంగా, బస్సులు ఆగిన (వెయిటింగ్) సమయానికి గాను గంటకు రూ.300 చొప్పున వెయిటింగ్ ఛార్జి చెల్లించాల్సి ఉంటుందని ఆర్టీసీ స్పష్టం చేసింది. ఉదాహరణకు సూపర్ లగ్జరీ బస్సులో రానుపోను దూరం 3,000 కి.మీ. ఉండి.. ప్రయాణ సమయం ఆరు రోజులు పట్టినట్లయితే వెయిటింగ్ ఛార్జి, బేస్ ఛార్జి, పర్మిట్ ఫీజు, జీఎస్టీ వంటి అన్ని ఖర్చులు కలిపి మొత్తం రూ.1,97,962 అవుతుంది. గురుస్వామి పేరుతో బస్సు బుక్ చేసుకుంటే.. ఒక యాత్రికుడి ఛార్జి అంటే సుమారు రూ.5,498 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. అంతేకాకుండా, అదనంగా రూ.10 వేల కాషన్ డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉంటుంది, ఈ మొత్తం యాత్ర పూర్తయిన తర్వాత భక్తులకు తిరిగి చెల్లిస్తారు. కాగా, రాజధాని బస్సుల్లో 40 సీట్లు ఉంటుండగా.. కి.మీకు రూ.77 వసూలు చేయనున్నారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో 36 సీట్లకు కి.మీకు రూ.59 వసూలు చేయనున్నారు. డీలక్స్ 40 సీట్లకు కి.మీకు రూ.57, ఎక్స్‌ప్రెస్ 50 సీట్లకు కి.మీ రూ.62 వసూలు చేస్తారు. ఈ బస్సుల్లో బస్సు బుక్ చేసుకున్న గురుస్వామికి భక్తులతో పాటు అదే బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. అలాగే, భక్తులతో పాటు వచ్చే లగేజ్ అటెండెంట్లు, వంట మాస్టర్లకు కూడా సీట్లు కేటాయించకుండా ఉచిత ప్రయాణానికి అనుమతి ఇస్తారు. భక్తుల సౌకర్యార్థం బస్సుల్లో ఆడియో-వీడియో సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు, ఇది సుదీర్ఘ ప్రయాణంలో వారికి వినోదాన్ని అందిస్తుంది. ఇతర రాష్ట్రాల గుండా బస్సులు ప్రయాణించినప్పుడు ఆయా రాష్ట్రాల రవాణాశాఖలు పన్ను వసూలు చేస్తాయి. అయితే, కేరళ ప్రభుత్వం ఈ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చింది. కానీ కర్ణాటక, ఏపీ వంటి రాష్ట్రాల గుండా వెళితే మాత్రం ఆయా రాష్ట్రాల్లో చెల్లించాల్సిన పన్ను భారాన్ని భక్తులే భరించాల్సి ఉంటుందని ఆర్టీసీ తెలియజేసింది.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. నో వెయిటింగ్, 2 నిమిషాలకో ట్రైన్.. త్వరలోనే..!



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త. త్వరలో మెట్రో రైళ్లలో కోచ్‌ల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉన్న మూడు కోచ్‌ల రైళ్లకు అదనంగా నాలుగు, ఆరు కోచ్‌ల రైళ్లను ప్రవేశపెట్టేందుకు %ఎవీ=ూ% పరిశీలిస్తోంది. దీనివల్ల రైళ్ల మధ్య సమయం రెండు నిమిషాలకు తగ్గి, ప్రయాణికుల రద్దీ సమస్య తీరనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్. త్వరలో వెయిటింగ్ కష్టాలు తీరిపోనున్నాయి. ప్రస్తుతం పీక్ ఆవర్స్‌లో 5 నిమిషాలకో ట్రైన్, రద్దీ లేని సమయంలో 10.12 నిమిషాలకో ట్రైన్ నడుస్తుండగా.. త్వరలోనే 2 నిమిషాలకో ట్రైన్ అందుబాటులోకి రానున్నాయి. నగరవాసులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న మెట్రో రైలు కోచ్‌ల సంఖ్య పెంపు నిర్ణయాన్ని హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ పరిశీలిస్తోంది. పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీకి ప్రస్తుతం ఉన్న మూడు కోచ్‌ల రైళ్లు సరిపోవడం లేదనే ఫిర్యాదుల నేపథ్యంలో బిజీ రూట్లలో నాలుగు, ఆరు కోచ్‌ల రైళ్లను ప్రవేశపెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.ప్రస్తుతం, మూడు కారిడార్లలో తిరుగుతున్న 56 మెట్రో రైళ్లలో కేవలం మూడు కోచ్‌లు మాత్రమే ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, బెంగళూరు వంటి ఇతర నగరాల్లో మెట్రో రైళ్లు నాలుగు, ఆరు, కొన్నిచోట్ల ఎనిమిది కోచ్‌లతో నడుస్తున్నాయని హైదరాబాద్ నగరంలో నడపాలని ప్రయాణికులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ప్రయాణికుల సంఖ్య, నిర్వహణ సాధ్యత, ఇతర కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని కనీసం 40 నుంచి 60 అదనపు కోచ్‌లను సేకరించాలని %ఎవీ=ూ% నిర్ణయించింది. HMRL మేనేజింగ్ డైరెక్టర్ (%వీణ%) సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. కొత్త కోచ్‌లను ఇప్పటికే ఉన్న రైళ్లకు జోడించకుండా రూట్ అవసరాలు,ప్రయాణికుల రద్దీని బట్టి మూడు, నాలుగు లేదా ఆరు కోచ్‌ల కాన్ఫిగరేషన్‌లను లేదా మల్టీ ట్రైన్లను ప్రవేశపెట్టాలని భావిస్తున్నామని చెప్పారు. ఈ కోచ్‌లను దేశంలోని మూడు ప్రముఖ మెట్రో తయారీ యూనిట్లైన ఆల్‌స్టోమ్, బీఈఎంఎల్ లిమిటెడ్, టిట్లఘర్ రైల్ సిస్టమ్స్ నుంచి సేకరించనున్నట్లు తెలిపారు. ఎక్కువ కోచ్‌లను ప్రవేశపెట్టడం వల్ల సర్వీసుల ఫ్రీక్వెన్సీ పెరుగుతుందని.. తద్వారా ప్రయాణికులు వెయిటింగ్ టైం తగ్గుతుం దన్నారు. రెండు రైళ్ల మధ్య సమయాన్ని రెండు నిమిషా లకు తగ్గించవచ్చునని చెప్పారు. ఇది కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులకు, విద్యార్థులకు ముఖ్యంగా పీక్ అవర్స్‌లో జర్నీ చేసేవారికి ఉపయోగపడు తుందన్నారు.అయితే, ఈ కోచ్‌లు హైదరాబాద్‌కు చేరుకోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయన్నారు. ఆర్డర్ ఇచ్చిన తర్వాత కోచ్‌లు హైదరాబాద్‌కు చేరుకోవడానికి కనీసం రెండేళ్లు పడుతుందన్నారు. ఎల్‌అండ్ టీ నుంచి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా టేకోవర్ చేసుకున్న తర్వాత ఈ ప్రక్రియను చురుగ్గా ముందుకు తీసుకువెళ్తామని చెబుతున్నారు. కాగా, ఈ నిర్ణయాన్ని రెగ్యులర్ మెట్రో ప్రయాణికులు స్వాగతించారు. ప్రతిరోజు పీక్ అవర్స్‌లో రద్దీగా ఉండే కంపార్ట్‌మెంట్‌లతో ఇబ్బంది పడాల్సి వస్తోందని.. ఎక్కువ కోచ్‌లు చేర్చడం రద్దీ సమస్యను చాలా వరకు పరిష్కరిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం మహిళల కోసం ఒకే కోచ్ ఉందని.. కోచ్‌ల సంఖ్య పెరిగితే మహిళల కోసం కనీసం రెండు కంపార్ట్‌మెంట్లను రిజర్వ్ చేయాలని మెట్రో అధికారులను కోరుతున్నాను. కాగా, ఈ నిర్ణయం అమలులోకి వస్తే హైదరాబాద్ మెట్రో ప్రయాణం మరింత సులభతరం కానుంది.

# జగన్‌కు రూ.7 కోట్లు.. చంద్రబాబుకు కేవలం రూ.25 లక్షలే.. ఎంపీ ఆసక్తికర వ్యాఖ్యలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వైఎస్సార్‌సీపీ అడ్డుకుంటోందని విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి ఖర్చు చేసిన డబ్బుతో ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ఉండేవారని విమర్శించారు. పెట్టుబడిదారుల సదస్సులో రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని, వైఎస్సార్‌సీపీ నేతలు విధ్వంసం చేయడంలో పీహెచ్‌డీ చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే చంద్రబాబు, జగన్ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వైఎస్సార్‌సీపీ అడ్డుకుంటోందని విశాఖపట్నం ఎంపీ ఎం. శ్రీభరత్ మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఆ పార్టీలో మార్పు రాలేదని విమర్శించారు. రుషికొండపై ప్యాలెస్ నిర్మాణానికి ఖర్చు చేసిన డబ్బుతో ఉత్తరాంధ్రలో మెడికల్ కాలేజీలు పూర్తి చేసి ఉండేవారన్నారు. ఈ నెల 14 మరియు 15 తేదీలలో జరగబోయే పెట్టుబడిదారుల సదస్సులో సుమారు 401 ఒప్పందాలు కుదురుతాయని అంచనా వేస్తున్నట్లు ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీకి రాష్ట్రం అభివృద్ధి చెందడం ఇష్టం లేదని.. గత ఎన్నికల్లో ప్రజలు వారికి గుణపాఠం చెప్పినా ఎటువంటి మార్పు రాలేదన్నారు శ్రీభరత్. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటన ఖర్చు రూ.7 కోట్లు అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖర్చు రూ.25 లక్షలు. రాష్ట్రం ఎంత తక్కువ ఖర్చులు చేస్తోంది అనేదానికి ఇదే నిదర్శనం అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలకు అభివృద్ధి అంటే తెలియదని.. ఏపీ విధ్వంసం, నాశనం చేయడంలో ఆ పార్టీ నేతలు పీహెచ్‌డీ చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.విశాఖపట్నంలో ప్రపంచస్థాయి పెట్టుబడుల సదస్సు జరుగుతున్న సమయంలో వైఎస్సార్‌సీపీ ర్యాలీలు చేయడం దురదృష్టకరం అన్నారు ఎంపీ. మన రాష్ట్రం, పిల్లల భవిష్యత్తు ముఖ్యమా, స్వార్థ ప్రయోజనాలు ముఖ్యమా ఆలోచించాలన్నారు. చట్టం అందరికీ ఒకేలా వర్తిస్తుందని.. వైఎస్సార్‌సీపీ నేతలు ర్యాలీలు చేయాలనుకుంటే వేరే సమయంలో చేసుకోవాలని సూచించారు. విశాఖపట్నానికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రానికి మంచి చేయాలని చూస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకోవాలనే ప్రయత్నంలోనే ఈ ర్యాలీలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.ర్యాలీల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించి, విశాఖపట్నం ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం తరఫున గట్టిగా స్పందిస్తామని ఎంపీ శ్రీభరత్ హెచ్చరించారు. రుషికొండలో నిర్మించిన ప్యాలెస్ కోసం వెచ్చించిన నిధులను ఉత్తరాంధ్ర ప్రాంతంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి వినియోగించి ఉంటే, అవి ఇప్పటికే పూర్తయ్యేవని ఆయన వివరించారు. వైసీపీలో వ్యక్తిగతంగా తప్పులు చేసిన వారు చాలా మంది ఉన్నారని ఎంపీ శ్రీభరత్ విమర్శించారు.వైఎస్సార్‌సీపీ నేతలు ఎవరైనా తప్పు చేస్తే, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు ఎంపీ శ్రీభరత్. వైఎస్సాశ్రీపీలో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినవారికి నామినేటెడ్ పదవులు ఇచ్చారన్నారు. హత్య వంటి తీవ్రమైన నేరాలు చేసిన వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని విమర్శించారు. గంజాయి కేసులో ఇరుక్కున్న వారిని జైల్లోకి వెళ్లి పరామర్శించడం కేవలం జగన్‌కే సాధ్యమని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



# ఏపీ రైతులకు తీపికబురు.. ఎట్టకేలకు ఆ డబ్బులు విడుదల, ముందే చెల్లించిన ప్రభుత్వం



అమరావతి :రబీలో ప్రధాన మంత్రి పంటల బీమా పథకం అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.44.06 కోట్లు విడుదల చేసింది. కోరమండల్ సంస్థ 100 గ్రామాలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు చేపట్టింది. శ్రీసత్యసాయి జిల్లాలో టంగ్‌స్టన్ ఖనిజ అన్వేషణకు హిందుస్థాన్ జింక్‌కు ప్రభుత్వం ప్రాథమిక లైసెన్స్ మంజూరు చేసింది. ఈ పరిణామాలతో రాష్ట్రంలో వ్యవసాయ, ఖనిజ రంగాల్లో కీలక అడుగులు పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రబీలో ప్రధాన మంత్రి పంటల బీమా పథకం (పీఎంఎఫ్‌బీవై) అమలుకు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు బీమాకు సంబంధించి రూ.44.06 కోట్లు విడుదల చేస్తూ వ్యవసాయ శాఖ ఎక్స్‌అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వాన్స్ ప్రీమియం కింద రాష్ట్ర వాటాగా ఈ మొత్తాన్ని ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో పంటల బీమాను సకాలంలో అమలుచేయడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రభుత్వం ఈ రూ.44.06 కోట్ల విడుదలకు అనుమతించింది. ఎస్క్రో ఖాతాలో జమ చేయాల్సిన ముందస్తు ప్రీమియం సబ్సిడీలో 50 శాతానికి ఈ మొత్తం సమానమని తెలిపారు. విజయవాడ మార్కెటింగ్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వై. శ్రీనివాసరావుకు తాత్కాలిక పదోన్నతి లభించింది. ఆయనను గుంటూరు మార్కెటింగ్ శాఖ డైరెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నియామకం సెంట్రల్ మార్కెట్ ఫండ్ సర్వీస్ కింద జరిగింది. కోరమండల్ సంస్థ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలోని 100 గ్రామాలను దత్తత తీసుకుంది. ఈ క్రమంలో, కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడ గ్రామాన్ని దత్తత తీసుకున్న సంస్థ, అక్కడ విజయవాడ ఈఎస్ఐ ఆసుపత్రి వైద్యులతో కలిసి మెగా వైద్య శిబిరం నిర్వహించి 550 మందికి వైద్య పరీక్షలు చేసింది. తాము దత్తత తీసుకున్న గ్రామాల్లో ప్రతి రైతు తమ భూమిలో భూసార పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహిస్తున్నామని కోరమండల్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీనివల్ల నేల స్వభావం తెలుసుకుని, సరైన ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. గ్రామ స్థాయిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పంటలు పండించిన ముగ్గురు రైతులకు సన్మానం చేసి, నగదు పురస్కారాలు అందజేశారు. ఇది ఇతర రైతులకు స్ఫూర్తినిస్తుందని, వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహిస్తుం దన్నారు.శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లె మండలం బాలెపాల్యెంలో 308.30 హెక్టార్లలో టంగ్‌స్టన్, దాని అనుబంధ ఖనిజాల అన్వేషణకు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ప్రభుత్వం కాంపోజిట్ (ప్రాథమిక) లైసెన్స్ మంజూరు చేసింది. ఈ లైసెన్స్‌తో హిందుస్థాన్ జింక్ సంస్థ బాలెపాల్యెం ప్రాంతంలో టంగ్‌స్టన్‌తో పాటు ఇతర ఖనిజాల కోసం అన్వేషణ చేపట్టనుంది. ఈ ప్రాంతంలో ఖనిజ సంపదను వెలికితీయడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు. గత ఏడాది జరిగిన ఈ-వేలంలో హిందుస్థాన్ జింక్ సంస్థ పోటీదారుల కంటే ఎక్కువ మొత్తాన్ని కోట్ చేసి ఈ ప్రాజెక్టును దక్కించుకుంది. ఈ ప్రక్రియలో భాగంగా, రెవెన్యూ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు, నిరభ్యంతర ధ్రువపత్రం పొందడం జరిగింది. టంగ్‌స్టన్ ఒక ప్రత్యేకమైన లోహం. దీనికి అధిక ఉష్ణోగ్రతను తట్టుకునే శక్తి ఉంది. అందుకే దీనిని విద్యుత్ బల్బులలోని ఫిలమెంట్ల తయారీలో ఉపయోగిస్తారు. ఫిలమెంట్లు వేడెక్కి వెలుగును ఇవ్వడానికి ఈ లక్షణం చాలా ముఖ్యం. అలాగే, వెల్డింగ్ చేసేటప్పుడు రెండు లోహ భాగాలను కలపడానికి వాడే మెటీరియల్‌గా కూడా టంగ్‌స్టన్‌ను ఉపయోగిస్తారు. దీనిని 'క్రిటికల్ మినరల్'గా పరిగణిస్తారు. అంటే, దీని లభ్యత, సరఫరా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా కీలకం.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

హైదరాబాద్:ఢిల్లీలోని చారిత్రాత్మక రెడ్ ఫోర్ట్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన పేలుడు ఘటన.. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ పేలుడులో ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారికి ఢిల్లీ లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తోన్నారు. వారిలో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉంటోంది. రెడ్ ఫోర్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ కారులో ఈ పేలుడు సంభవించింది.గుజరాత్ లో ముగ్గురు ఉగ్రవాదులను అరెస్ట్ చేసిన అతి కొద్దిరోజుల్లోనే ఈ పేలుడు సంభవించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీని తర్వాత ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. అన్ని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనసమ్మర్ధంతో కూడుకుని ఉన్న ప్రదేశాలు, సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలపై నిఘా పెంచారు. రాత్రంతా పోలీసులు పహారా చేపట్టారు. వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగింది. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం వదిలిపెట్టారు.ఈ క్రమంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో పోలీసులు విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది అణువణువూ గాలించారు. ప్రయాణికుల లగేజీని సోదా చేశారు. కొందరు ప్రయాణికుల వివరాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రాత్రివేళ సుమారు రెండు గంటలకు పైగా ఈ సోదాలు కొనసాగాయి.హైదరాబాద్ నగర పోలీసులు, రైల్వే రక్షక బలగాలు, జీపీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఈ సోదాలను నిర్వహించారు. టికెట్ కౌంటర్ రూమ్స్, ప్లాట్ ఫామ్స్, ప్రయాణికుల రెస్ట్ రూమ్స్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఈ తనిఖీ కొనసాగింది. లిఫ్టుల్లో కూడా డాగ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రయాణికులను విచారించారు. కొందరు ప్రయాణికుల ఆధార్ కార్డు వివరాలను అడిగి తెలుసుకోవడం కనిపించింది.




## సంక్రాంతికి సొంతూళ్లుకు వెళ్లు ప్రయాణీకులకు రైల్వే కీలక అప్డేట్..!




సంక్రాంతికి ప్రయాణాలకు రిజర్వేషన్లు మొదలయ్యాయి. విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్లకు ఒక్క సారిగా డిమాండ్ పెరిగింది. ముందస్తు రిజర్వేషన్‌కు విండో తెరుచుకోవడంతోనే టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయాయి. జనవరి 9వ తేదీకి (శుక్రవారం) సంబంధించిన టికెట్లు అప్పుడే పూర్తయిపోయాయి. వందేభారత్ రైళ్లలో ఉదయం పూట రైలుకు టికెట్లు అందుబాటులో ఉండగా సాయంత్రం రైలుకు వెయిటింగ్ లిస్ట్ జాబితా చూపిస్తోంది. దీంతో.. సంక్రాంతికి మిగిలిన రోజుల్లో రిజర్వేషన్ల పైన రైల్వే శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది.సంక్రాంతికి రైల్వే ప్రయాణీలకు నుంచి భారీ డిమాండ్ ఉంటుంది. తెలుగు రాష్ట్రాల మధ్య పలు ప్రధాన రైళ్లకు ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య నడిచే గోదావరి రైలుకు టికెట్ల జారీ పరిమితి మించిపోయి రిగ్రెట్ చూపిస్తోంది. ప్రధానంగా ఈ రెండు స్టేషన్ల మధ్య నడిచే 2 వందేభారత్ రైళ్లలో ఉదయం పూట రైలుకు టికెట్లు అందుబాటులో ఉండగా సాయంత్రం రైలుకు వెయిటింగ్ లిస్ట్ జాబితా చూపిస్తోంది.ఇవి మాత్రమే కాదు గరీబ్‌రథ్, ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, మహబూబ్‌నగర్ –విశాఖ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ జాబితా దాటేసి ఇప్పుడు రిగ్రెట్ చూపిస్తోంది. స్లీపర్, థర్డ్ ఏసీ, 2ఏసీ, ఫస్ట్ ఏసీ అనే వ్యత్యాసం లేకుండా అన్ని సీట్లూ పూర్తిగా బుక్ అయిపోయాయి. అదే రోజు ఉదయం పూట బయల్దేరే జన్మభూమి, కోణార్క్, ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు మాత్రం ఇంకా వెయిటింగ్ లిస్ట్ చూపిస్తోంది.జనవరి 13, 14, 15 తేదీల్లో ఈ సారి భోగీ, సంక్రాంతి, కనుమ పండగలు వస్తున్నాయి. సాధారణంగా రెండ్రోజుల ముందు నుంచే సందడి ఉండడం సహజం. అయితే ఈసారి 10, 11వ తేదీల్లో శని, ఆదివారాలు రావడంతో రిజర్వేషన్ల సందడి ముందే మొదలైంది. ప్రయాణ తేదీకి దాదాపు 60 రోజుల ముందు నుంచే టికెట్లు బుక్ చేసుకునేందుకు రైల్వే శాఖ వెసులుబాటు కల్పిస్తోంది. ఇంతకు ముందైతే ఈ గడువు 120 రోజులుగా ఉండేది. రైల్వే శాఖ తాజాగా ఈ గడువును తగ్గించింది. దాని ప్రకారం జనవరి 10వ తేదీకి నవంబర్ 11వతేదీన, 11వ తేదీకి నవంబర్ 12కి, 12వ తేదీకి నవంబర్ 13వ తేదీన రిజర్వేషన్ విండో తెరుచుకోనుంది. ఉదయం 8 గంటలకే ముందస్తు రిజర్వేషన్ టికెట్ విండో ఓపెన్ అవుతున్న విషయాన్ని అధికారులు గుర్తు చేస్తున్నారు.


## బీహార్ లో మళ్లీ భారీ పోలింగ్..! ముందే లెక్క తేల్చేసిన పీకే..!



హైదరాబాద్: బీహార్ లో అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం నుంచీ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. దీంతో ఉదయం 11 గంటలకే 31 శాతం పైగా ఓట్లు పోలయినట్లు అధికారులు ప్రకటించారు. తొలి దశలో రికార్డు స్థాయిలో 65 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇవాళ ఆ రికార్డు చెరిగిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.బీహార్ అసెంబ్లీకి జరుగుతున్న రెండో విడత ఎన్నికల్లో భాగంగా ఇవాళ 122 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈసారి ఎన్డీయే, మహాకూటముల మధ్య గట్టి పోటీ నెలకొన్న నేపథ్యంలో ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. దీంతో ఈసారి బీహార్ లో పెనుమార్పు తప్పదనే అంచనాలు నెలకున్నాయి. ఇవాళ ఉదయం ఓటింగ్ సరళిని పరిశీలించిన జన్ సురాజ్ పార్టీ అధినేత, మాజీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఓటింగ్ నెమ్మదిగా జరగడం లేదని, స్వాతంత్ర్యం తర్వాత ఈ ఎన్నికల మొదటి దశలో రాష్ట్రంలో గరిష్ట ఓటింగ్ జరిగిందని బీహార్ ఓటర్లు చూపించారని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఈ రోజు పోలింగ్ శాతం 65 శాతం మించి ఉంటుందని ఆయన అంనా వేశారు. ఇవాళ పోలింగ్ కొత్త రికార్డును సృష్టిస్తుందని తాను నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఓటు మార్పు తీసుకురావడానికి , యువతకు విద్య, ఉపాధిని నిర్ధారించడానికే అన్నారు. నవంబర్ 14 తర్వాత బీహార్‌లోని ఏ యువకుడు 10 వేలు–14 వేలు సంపాదించడానికి రాష్ట్రం విడిచి వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆశిస్తున్నట్లు తెలిపారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలిదశలో 65.08 శాత పోలింగ్ నమోదు కావడంతో అధికార ఎన్డీయేతో పాటు విపక్ష మహాకూటమి భారీ అంచనాల్లో ఉన్నాయి. పెరిగిన పోలింగ్ శాతం తమకే అనుకూలమని చెబుతున్నాయి. ఇప్పుడు రెండో దశలో కేవలం ఉదయం 11 గంటలకే 31 శాతం పైగా పోలింగ్ నమోదు కావడంతో సాయంత్రానికి 70 శాతం చేరినా ఆశ్చర్యం లేదంటున్నారు. అదే జరిగితే ప్రజలు మార్పుకు అనుకూలంగా ఓటేసినట్లే అని ప్రశాంత్ కిషోర్ అంచనా వేశారు.

## సొంత ఊర్లోనే ఉద్యోగం, వర్క్ స్పేస్ సెంటర్లు ఖరారు - వీరికే..మార్గదర్శకాలు..!

అమరావతి :ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు దిశగా అడుగులు వేస్తోంది. సొంత ఊర్లోనే ఉద్యోగం చేసుకునే విధంగా ఐటీ ఎంప్లాయిస్ కోసం కొత్త పాలసీకి ఆమోద ముద్ర వేసింది. ప్రతీ మండలంలో వర్క్ స్పేస్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి ఎవరికి ఈ వర్క్ స్పేస్ సెంటర్లు అందుబాటులో ఉంటాయి.. వాటిల్లో సౌకర్యాల పైన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మార్గదర్శకాలు ఖరారయ్యాయి.ఏపీ ప్రభుత్వం ఐటీ ఉద్యోగుల కోసం ప్రతీ మండలంలో వర్క్ స్పేస్ విధానం అమల్లోకి తెచ్చింది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో ఈ మేరకు కొత్త పాలసీకి ఆమోదం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం అందుబాటు లోకి తెస్తూ.. ఉద్యోగం చేసుకోవటానికి వీలుగా సౌకర్యాలు కల్పిస్తారు. ఉద్యోగుల పని చేసే వాతావరణం కల్పిస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపేలా ప్రతి మండలంలోనూ వర్క్‌స్పేస్ సదుపాయాన్ని కల్పించడం ఈ పాలసీ ప్రధాన ఉద్దేశం.ఇలా వర్క్‌స్పేస్ సౌకర్యాలు కల్పించేవారికి ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తూ



రాష్ట్ర ఐటీ శాఖ రూపొందించిన 'వర్క్‌స్పేస్' పాలసీని మంత్రి మండలి ఆమోదించింది. ఎన్నికల సమయంలో సొంత ప్రాంతాల నుంచే వర్క్ చేసుకునే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఇప్పుడు అమలు దిశగా కసరత్తు కొనసాగుతోంది.ఇక, తాజా పాలసీ ప్రకారం మండల స్థాయిలో వర్క్‌స్పేస్ కోసం కనిష్ఠంగా 1000 చదరపు గజాల్లో 610 మంది పనిచేసేలా సదుపాయాలు ఉండాలని ఐటీ శాఖ పాలసీలో పొందుపరిచింది. వీటిల్లో వీడియో కాన్ఫరెన్స్‌లకు వీలుగా హైస్పీడ్ బ్రాడ్‌బాండ్ ఇంటర్నెట్ ఉండాలని, బిజినెస్ సమావేశా ల నిర్వహణ కోసం ప్రత్యేక గది, స్కానింగ్, ప్రింటింగ్, లాకర్ సదుపాయాలు ఉండాలని పేర్కొంది. రోజంతా విద్యుత్ సరఫరా ఉండాలని సూచించింది. విద్యార్థులు, నిపుణులకు డిజిటల్ స్కిల్స్ నేర్పేందుకు కావలసిన సదుపాయాలన్నీ ఉండాలని పేర్కొంది. పాలసీలో భాగంగా మండలాల్లో ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటుచేసిన వర్క్ స్పేస్ లకు నామమాత్రపు అద్దెలో 100 శాతాన్ని ఐదేళ్ల పాటు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ప్రైవేటు భవనాల్లో ఏర్పాటుచేసే వర్క్ స్పేస్ కు ఏటా రూ.6 లక్షలకు మించకుండా 50 శాతం అద్దెను భరిస్తుంది. ఎర్లీ బర్డ్ పాలసీ కింద ముందుగా వచ్చే వారికి పెట్టుబడి రాయితీ రూ.15 లక్షలకు మించకుండా 60 శాతం వరకూ ఇవ్వనుంది. హైస్పీడ్ బ్రాడ్‌బాండ్ కోసం 50 శాతం కనెక్షన్ చార్జీలను చెల్లించనుంది. వీటిని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కృష్ణా జిల్లాలో విషాదం.. రోడ్డు ప్రమాదానికి నలుగురు బలి !

అమరావతి : ఏపీలోని కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట సమీపంలో విషాదం చోటు చేసుకుంది. తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జాతీయ రహదారిపై వేగంగా దూసుకెళ్లిన కారు అదుపు తప్పి పల్టీలు కొట్టడంతో నలుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు గాయపడగా.. వారిని ఆసుపత్రికి తరలించారు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. పోలీసుల ప్రాథమిక విచారణలో అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు–మచిలీపట్నం జాతీయ రహదారిపై కారు సర్వీస్ రోడ్డులోకి దూసుకెళ్లి.. అక్కడ పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం పూర్తిగా ధ్వంసమైందని పోలీసులు తెలిపారు. ప్రమాదం తీవ్రతను బట్టి కారు వేగం 120 కి.మీ.లకు పైగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కాగా ఈ ప్రమాదంలో కుందేరు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు.. చింతయ్య (17), రాకేష్ బాబు (24), ప్రిన్స్ (24) సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మరో యువకుడుకి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మరొకరి పరిస్థితి నిలకడగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ ఘటనతో బాధితుల కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. అయితే ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని పరుగుతీశారు. వాహనం శకలాల్లో చిక్కుకున్న బాధితులను బయటకు తీయడానికి సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. ఉయ్యూరు పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. మృతదేహాలను ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. ప్రమాదం కారణాలపై పూర్తి స్థాయి విచారణ ప్రారంభమైందని సీఐ తెలిపారు.కాగా ప్రమాదం జరిగిన సమయానికి జాతీయ రహదారిపై వాహన రాకపోకలు ఎక్కువగా ఉండటంతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు వెంటనే రాకపోకలను క్రమబద్ధీకరించి, రహదారిని సాఫీ చేశారు. ధ్వంసమైన వాహనాన్ని క్రేన్ సాయంతో పక్కకు తరలించారు. కుందేరు గ్రామానికి చెందిన ఈ యువకులు విజయవాడకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న




నేపథ్యంలో ఈ ఘటన మరోసారి రోడ్డు భద్రతపై చర్చకు దారి తీసింది.ఘటనపై ఉయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ సేకరిస్తున్నారు. కారు వేగం, దిశ, వాహనం సాంకేతిక లోపం వంటి అంశాలపై పరిశీలన చేస్తున్నారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపాడా లేదా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది.

## భారత బ్యాంకింగ్ రంగంలో కీలక మలుపు..ఇకపై మిగిలేది నాలుగు ప్రధాన బ్యాంకులే..

అమరావతి : భారతదేశ బ్యాంకింగ్ రంగం మరో చారిత్రాత్మక మలుపులు తీసుకోబోతోంది. కేంద్ర ప్రభుత్వం.. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల రెండో దశకు (బ్యాంక్ విలీనం 2.0) సిద్ధమవుతోంది. ఈ కొత్త ప్రణాళికతో భారతదేశంలో కేవలం నాలుగు పెద్ద ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే మిగిలే అవకాశముందని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. వీటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%బాదీ×%),పంజాబ్ నేషనల్ బ్యాంక్ (%ూచీదీ%), బ్యాంక్ ఆఫ్ బరోడా (%దీశీదీ%), నరా బ్యాంక్ ప్రధాన స్తంభాలుగా నిలవనున్నాయి.ఈ విలీనం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలో బలహీనమైన బ్యాంకులను సమీకరిం చడం, క్రెడిట్ వృద్ధిని వేగవంతం చేయడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీతత్వాన్ని పెంపొందించడం, మూలధన సామర్థ్యాన్ని బలోపేతం చేయడం. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ఏకీకరణ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత స్థిరత్వం మరియు దృఢత్వం తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిపాదిత ప్రణాళిక ప్రకారం.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (%×బాదీ%),సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , బ్యాంక్ ఆఫ్ ఇండియా), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వంటి మధ్య తరహా బ్యాంకులను పెద్ద సంస్థలైన %బాదీ×, ూచీదీ, దీశీదీ%లలో విలీనం చేసే అవకాశం ఉంది. ఈ చర్య ద్వారా ఆస్తుల నాణ్యతను మెరుగుపరచడం, రిస్క్ మేనేజ్‌మెంట్‌ను బలోపేతం చేయడం, శాఖల నెట్‌వర్క్‌ను సక్రమంగా పునర్వ్యవస్థీకరిం చడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ విలీనాలు పూర్తయితే, ప్రతి ప్రధాన బ్యాంకు పెద్ద మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, కార్పొరేట్ రుణాలు, %మీూవీజు%




రంగానికి మద్దతు ఇవ్వడానికి మరింత ఆర్థిక బలం సాధిస్తుంది.అయితే ఇది మొదటిసారి కాదు. 2019లో కేంద్రం చేపట్టిన విలీన ప్రణాళికలతో 27 ప్రభుత్వ బ్యాంకులు కేవలం 12కి తగ్గించబడ్డాయి. ఆ సమయంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో యునైటెడ్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ విలీనం కాగా, కెనరా బ్యాంక్‌లో సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌లో ఆంధ్రా, కార్పొరేషన్ బ్యాంకులు విలీనం అయ్యాయి. ఈ విలీనాలు బ్యాలెన్స్ షీట్లు బలపరచడంలో, డిజిటల్ వ్యవస్థలను ప్రామాణీకరించడంలో ముఖ్య పాత్ర పోషించాయి. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం పెద్ద, స్థిరమైన బ్యాంకులు అవసరమని భావిస్తోంది. పెద్ద బ్యాంకులు లైవులోకి వస్తే.. వనరులను సమర్థ వినియోగం చేయగలవు. అలాగే నిరర్థక ఆస్తుల) ఒత్తిడిని తట్టుకోగలవు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగలవు. ఆధునిక డిజిటల్ సాంకేతికతను వేగంగా స్వీకరించగలవని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కారణాల వల్లే ప్రభుత్వం కొన్ని కానీ బలమైన బ్యాంకులు అనే విధానాన్ని అనుసరిస్తోంది.ఇంత పెద్ద స్థాయి ఏకీకరణకు సవాళ్లు కూడా ఉన్నాయి. వివిధ బ్యాంకుల పని సంస్కృతి, సాంకేతిక వ్యవస్థలు, సిబ్బంది అనుసరణ వంటి అంశాలు సజావుగా కలవడం పెద్ద సవాలు. ఉద్యోగ భద్రత, శాఖల తగ్గింపు అంశాలపై యూనియన్లు ఆందోళన వ్యక్తం చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా బలహీన బ్యాంకులను బలమైన వాటిలో విలీనం చేసే ప్రక్రియలో నియంత్రణ, మూలధనం, మేనేజ్‌మెంట్ సమన్వయం కీలకం కానున్నా యి.ఈ విలీనాలు విజయవంతంగా జరిగితే.. భారతదేశ బ్యాంకింగ్ రంగం మరింత బలమైన ఆర్థిక వెన్నెముకగా మారుతుంది. పెద్ద బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలకు రుణాలను విస్తరించడంలో, మౌలిక సదుపాయాలకు నిధులు సమకూర్చడంలో, %వి%5 ట్రిలియన్ ఆర్థిక లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.బ్యాంక్ విలీనం 2.0 ప్రణాళిక భారత బ్యాంకింగ్ రంగానికి నూతన శకం తెరుస్తుంది. ఇది ఆర్థిక బలం, సాంకేతిక సామర్థ్యం, ప్రపంచ స్థాయి పోటీ సామర్థ్యంతో కూడినది.

# Delhi Blast: Two Detained as Police Trace Vehicle's Ownership History




At least two men have been detained for questioning following a deadly car explosion near the historic Red Fort in Delhi on Monday evening, November 10, which claimed the lives of eight people, Hindustan Times reported.The blast, which occurred inside a Hyundai i20 sedan, has prompted a major investigation, with authorities meticulously tracing the vehicle's chain of ownership for crucial clues.The detained individuals, identified as Salman and Devender, are both former owners of the white, 2013-model car.Investigators have yet to draw any conclusions regarding the nature of the blast, including whether a terror plot was involved. Home Minister Amit Shah confirmed that all possible angles are being actively probed by various agencies.Gurugram Police in Haryana confirmed the initial details of the car's registration. Sandeep Kumar, a Gurugram Police spokesperson, stated the vehicle was originally registered in the name of a local resident, Salman, it reported."Both are being questioned to trace the subsequent sale and establish the complete chain of ownership," Kumar added, noting that the car was also later reportedly sold to someone in Ambala.The investigation has revealed a complex sales history for the vehicle, suggesting multiple transfers before the fatal explosion.Sources told CNN-News18 that the car, originally registered in Gurugram under the number HR26 and owned by Mohammad Salman, had changed hands several times. The trail has reportedly led investigators to a final alleged buyer in Pulwama, Jammu and Kashmir, identified as Tariq, a resident of Shambhura village. Delhi Police teams have since informed their counterparts in Jammu and Kashmir, and a team has been dispatched to Srinagar to verify the Pulwama connection.Salman, the first registered owner, told police he sold the i20 to a buyer in Delhi's Okhla area last year. Investigators have subsequently track ed the car's movement from Okhla all the way to Pulwama. Authorities are now focus ed on establishing how the vehicle returned to Delhi immediately prior to the explosion.Salman, a resident of Shanti Nagar in Gurugram, lives with his wife and two children. His wife told reporters that he had sold the car due to a "financial crunch," according to information available till 11:30 pm. Police are continuing to question both Salm an and Devender as they work to complete the full sales history and determine the moti ve and circumstances behind the deadly blast.

# Delhi Blast: Lal Qila Metro Station Closed Today Due to Security Reasons: DMRC



The Lal Quila metro station remains closed as investigations continue following the blast near the Red Fort on Monday evening. This explosion resulted in at least eight fatalities and numerous injuries. The Delhi Metro Rail Corporation (DMRC) announced on Tuesday that all other metro stations are operating normally, but Lal Quila is shut for security reasons .Delhi Police's initial investigation into the explosion suggests a connection to an i20 car traced back to Pulwama in Jammu and Kashmir. Sources indicate that this vehicle was allegedly purchased by a Pulwama resident. CCTV footage obtained by the police shows the suspect's car entering and exiting the parking area near the Red Fort, with evidence suggesting the suspect was alone at the time.Following the explosion, Delhi Police conducted a thorough night-long search operation across hotels in Paharganj, Daryaganj, and nearby areas. Hotel registers were meticulously examined during these raids, resulting in four individuals being taken into custody for questioning. The police have also reviewed CCTV footage from multiple locations to trace the vehicle's movem ents.According to sources, investigators are examining over 100 CCTV clips, including footage from nearby toll plazas, to establish the complete movement of the vehicle involved in the blast. The car reportedly entered Delhi from Haryana via Badarpur. Based on CCTV evidence from various locations, around 13 people are currently under scrutiny and being questioned.A person linked to a Faridabad module is suspected of travelling in the car involved in the blast. However, confirmation of a deceased individual's identity will only be possible after DNA testing. This investigation follows a joint operation by Jammu and Kashmir and Haryana Police that led to the recovery of 360 kg of explosive material and ammunition from Faridabad, resulting in two arrests: Dr Muzammil and Aadil Rather.Deputy Commi ssioner of Police for North Delhi, Raja Banthia, addressed reporters stating that investigations are ongoing and no conclusive comments can be made yet. Forensic Science Laboratory (FSL) teams are collecting traces of explosions while examining the crime scene thoroughly.The Delhi Police have registered a case concerning this incident under various sections of legal acts including Sections 16 and 18 of the Unlawful Activities (Prevention) Act (UAPA), along with sections of both the Explosives Act and Bharatiya Nyaya Sanhita (BNS). This case has been filed at Kotwali Police Station as part of their ongoing efforts to resolve this matter.

# PM Modi Vows Strong Action After Delhi Blast, Says "Will Get To Root Of Conspiracy" From Bhutan



Prime Minister Narendra Modi on Tuesday vowed that those behind the deadly car explosion near Delhi's Red Fort would face the full force of justice. Speaking during his visit to Bhutan, the Prime Minister expressed deep sorrow over the tragedy and said he had been in constant touch with investigating agencies since the blast."A powerful explosion near Delhi's Red Fort metro station has shaken the nation," the Prime Minister said in his address from Thimphu. "Our agencies will get to the bottom of this conspiracy. The conspirators behind this will not be spared. All those responsible will be brought to justice.""Today I come here with a heavy heart. The horrific incident that occurred in Delhi yesterday evening has saddened everyone. I understand the grief of the affected families. Today the entire nation stands with them," he added. Investigators have identified the car's owner as Dr. Umar Moham mad, a resident of Pulwama in Jammu and Kashmir. He is believed to have been driving the white Hyundai i20 when the explosion was triggered.Sources revealed that Umar, a medical professional, had ties to a radical group of doctors who coordinated via Telegram and were connected to the Pakistan-based terror outfit Jaish-e-Moha mmed (JeM). Another Pulwama resident, Tariq, reportedly gave Umar the vehicle and has since been detained for question ing.Earlier the same day, police in Haryana's Faridabad recovered 2,900 kg of explosives and chemicals including ammonium nitrate, potassium nitrate, and sulphur from rooms rented by two Kashmiri doctors. Both suspects, Adeel Ahmad Rather and Muzammil Shakeel, were among eight people arrested in what officials described as a "white-collar terror" network linked to JeM and Ansar Ghazwat-ul-Hind. Investiga tors now believe the Delhi blast is tied to this module.Government sources confirmed that Operation Sindoor, a counter-terror initiative launched on May 7, remains ongoing. The operation was initiated following the April 22 Pahalgam terror attack that killed 26 civilians."Any act of terror would be considered an act of war against India. Operation Sindoor is on," the sources said.Following the Pahalgam killings, Indian forces carried out a series of strikes on terror camps in Pakistan and Pakistan-occupied Kashmir, eliminating more than 100 militants. Pakistan retaliated with missile and drone attacks, which were intercepted by Indian defenses before both sides agreed to a ceasefire on May 10.As the investigation deepens, security agencies across multiple states are coordinating to dismantle the network believed to have orchestrated the Delhi explosion. Senior officials have stated that preliminary findings indicate the blast was part of a larger cross-border conspiracy targeting national symbols.The Ministry of Home Affairs has directed Delhi Police and central agencies to submit a detailed report within 48 hours, while security has been tightened across the capital and at major monuments nationwide.

# Trisha's House Receives Shocking Bomb Threat Fourth Time

Fear can hit like a sudden downpour, and that's exactly what happened at Trisha's house in Chennai. For the fourth time, the actress got a bomb threat. This time it was an email claiming a device was planted at her Alwarpet residence. Naturally, people panicked a bit, fans, neighbors, and even local media were buzzing about it.Police didn't waste a second. Bomb squad, dog squad, they all rushed over and checked every corner. They looked high, low, behind every bush. Nothing. No explosives, no suspicious packages. Just another fake threat, but still, it shook a lot of people. Trisha's safety, of course, is now taken very seriously.This isn't new. Similar threats have hit her before, making this the fourth incident. Cops are investigating, emails, phone trails, CCTV footage, everything. They want to catch whoever's behind this nonsense. It's one of those weird situations where



nothing's really there, but the stress is real.Fans are talking about it online, sending good vibes, hoping she stays safe. Trisha herself seems calm, letting the police do their job. But it's a reminder, celebs don't just deal with films and events, there's always something extra lurking. The city waits, fingers crossed, hoping the next time, it's just calm and quiet.

# Tesla In India: Shocking Numbers in November!




American car manufacturer, Tesla recently entered the Indian market amidst a lot of anticipation. However, the returns have been very nominal and perhaps even under the expectations for this electrical car manufacturer.Tesla's sales performance in India during October showed a noticeable decline compared to the previous month. The company sold only 40 cars in October, a drop from 64 units sold in September.This brings the total number of Tesla cars sold in India so far to 104. While the numbers appear small, they still mark an important start for the American electric vehicle maker in one of the world's largest automobile markets.Industry experts believe the decline could be due to several factors such as limited availability, high import duties, and premium pricing that keeps Tesla vehicles out of reach for most Indian buyers.Moreover, Tesla's absence of a local manufacturing unit continues to affect its competitive edge against other electric vehicle brands that are already producing in India.However, the company's entry has sparked significant interest among Indian consumers, especially in the luxury EV segment. Reports suggest that Tesla is studying the Indian market closely and may finalize plans for a local factory soon.If Tesla begins domestic production and introduces more affordable models, its sales figures could see a sharp rise in the coming months. For now, the brand remains in an early but promising phase in India's electric revolution.


# Explosion In Delhi, 8 Killed!



India has witnessed a major jolt to national security as a horrifying blast incident is being reported at the famous Red Fort area in Delhi, which is a culturally significant spot in India.According to the latest reports, a massive car blast near the Red Fort area in Delhi resulted in a huge fire accident as multiple cars burned down, leading to severe human and property loss.The latest updates are suggesting that as many as eight people have died in this incident by 24 others are in serious condition in the hospital. This is a story in development, and the number of fatalities could be going up based on the future development.It is being established that a massive explosion was witnessed at the gate number one near the Red Fort Metro station. Several vehicles that were parked nearby, including one suspect car caught on fire, which resulted in a lot of damage.As a reciprocate measure, Uttar Pradesh DGP has issued instructions to all senior officials in Uttar Pradesh to increase security at sensitive religious sites, sensitive districts, and border areas. All security agencies have also been alerted. Police in all districts of Uttar Pradesh have been put on alert.Our sympathies are with the family members of the victims in these dark and challenging times as the nature of this explosion is likely to be investigated soon

# Hyderabad On High Alert After Delhi Blast


The talking car blast in Delhi that happened at the famous Red Fort area is one of the major national security concerns in recent past and it is grabbing all the attention in the Media.In this context, the latest development are suggesting that even Hyderabad city has been put on high alert along with multiple other states, including Maharashtra and Kerala.Hyderabad city Commissioner of Police VC Sajjanar issued a communique to this effect. He pointed out that citizens might have to practise and be vigilant of these surroundings and report any suspicious activity to the city police.Following a devastating explosion near Red Fort in New Delhi that has left at least eight people feared dead, authorities in Hyderabad have issued a high alert across the city. Police are conducting thorough vehicle inspections at key checkpoints and throughout urban areas to bolster security.It must also be noted that Hyderabad is also going to polls tomorrow with Jubilee Hills elections scheduled to be held first thing in the morning.This is going to be a busy night for Hyderabad city



policy with multiple activities lined up simultaneously, and it has to be seen how the situation would be dealt with on priority basis now.

# Finally, Trump Bringing Down Indian Tariffs!


United States, Donald Trump has been taking several unexpected and shocking decisions with regard to global operations. This got increasingly exposit when he imposed a 50% trade against India, saying that he doesn't like India buying oil from Russia. Trump was very adamant about this decision as he did not bend down even to the responses given by the Indian administration and continued on the 50% tariff.Now the latest development are suggesting that Trump has finally started to slowdown in this regard as he himself confirmed that the tariffs against India would be brought down substantial very soon.Categorically confirmed



that India has reduced the oil purchased trade with Russia, and this would naturally invite him to reduce the tariff that he had imposed against India in the first place.Well, right now, the tariffs are very high on India because of the Russian oil, and they've stopped doing the Russian oil. It's been reduced very substantially. Yeah, we're going to be bringing the tariffs down. At some point, we're going to be bringing them down, Trump confirmed in his elaborate statement at the White House earlier in the day today.The 50% tariff that Ground had imposed on India severely affected the seafood, export and other crucial commodity export operation in India. It is good to see the United States president finally realise what is happening and vowing to reduce the tariffs.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఢిల్లీలో భారీ పేలుడు.. గంభీర్ రియాక్షన్ ఇదే!



దేశ రాజధాని న్యూఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. ఈ పేలుడు సంఘటనపై టీమిండియా మాజీ హెడ్ కోచ్, ఢిల్లీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన గంభీర్.. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.'ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన కారణంగా ప్రాణనష్టం జరగడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను.'అని గంభీర్ ట్వీట్ చేశారు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టకముందు గంభీర్.. 2019 నుంచి 2024 వరకు ఈస్ట్ ఢిల్లీ ఎంపీగా కొనసాగారు.న్యూఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో కోల్‌కతాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా నవంబర్ 14 నుంచి ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే సౌతాఫ్రికా ఆటగాళ్లు భారత్‌కు రాగా.. వారికి భద్రతను పెంచారు. టీమిండియా ఆటగాళ్ల భద్రతను కూడా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఇరు జట్ల ఆటగాళ్లు బస చేస్తున్న హోటల్ వద్ద కూడా భద్రత కట్టుదిట్టం చేశారు.వారు బస చేయనున్న హోటళ్ల వద్ద కూడా పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్ వర్మ ఈ రోజు ఈడెన్ గార్డెన్స్‌ను సందర్శించి, భద్రతా ఏర్పట్లను సమీక్షించే అవకాశముంది. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు, పోలీసులు భద్రత ఏర్పాట్ల విషయమై సమావేశం కానున్నారు.ఢిల్లీలోని పేలుడు ఘటనలో ఉగ్ర కుట్ర ఉన్నట్లుగా అధికారులు సందేహిస్తున్నారు. పేలుడుకు కారణమైన కారును చివరిగా కశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన వైద్యుడు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అతనికి ఫరీదాబాద్‌లోని మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయని జాతీయ మీడియా పేర్కొంది. జమ్మూకశ్మీర్‌లో భారీ ఉగ్ర కుట్రను పోలీసులు ఛేదించిన సంగతి తెలిసిందే. అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సల్ఫర్‌తో కూడిన 2900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డాక్టర్ ముజమ్మిల్, డాకట్టర్ ఆదీల్‌ను అరెస్ట్ చేశారు. ఈ క్రమంలోనే కారు యజమాని అయిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయాందోళనకు గురయ్యాడని, ఎర్రకోట సమీపంలో పేలుడు జరిపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి.

# బ్యాటింగ్ ఆర్డర్ అంత ముఖ్యం కాదు.. కోచ్‌లు అప్‌డేట్ కావాలి: గౌతమ్ గంభీర్

ఓపెనర్లు మినహా బ్యాటింగ్ ఆర్డర్‌కు అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. టీ20ల్లో ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదని, ఎంత ప్రభావం చూపించామనేదే కీలకమని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టీ20ల సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో గంభీర్.. బీసీసీఐ టీవీతో మాట్లాడాడు. ప్రపంచకప్‌కు మూడు నెలల సమయం మాత్రమే ఉందని ఆటగాళ్లంతా సిద్దంగా ఉండాలని సూచించాడు. కాలంతో పాటు టీ20 క్రికెట్ కూడా మారుతుందని, కోచ్‌లు కూడా అప్‌డేట్ కావాలని అభిప్రాయపడ్డాడు 'శ్రీలంకలో నేను హెడ్ కోచ్‌గా బాధ్యతల చేపట్టిన తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒకే ఐడియాలజీతో ఉన్నాను. ఈ విషయంలో ఎలాంటి మార్పు లేదు. ఓపెనర్లను మినహాయిస్తే.. బ్యాటింగ్ ఆర్డర్‌కు అంతగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. ఓపెనర్లు మినహా మిగతా బ్యాటింగ్ లైనప్‌లో మార్పులు ఉంటాయి. ఎందుకంటే టీ20 క్రికెట్‌లో పరుగులు ఎన్ని చేశామనేది ముఖ్యం కాదు. ఎంత ప్రభావం చూపించామనేదే కీలకం.జనాలు కొన్నిసార్లు పరుగులు, ప్రభావాన్ని వేర్వేరుగా చూడలేరు. తప్పుగా లెక్కిస్తారు. టీ20ల్లో ఫలితం మనం చూపించే ప్రభావంపైనే ఆధారపడి ఉంటుంది. 120 బంతుల గేమ్‌లో ప్రతీ బంతిపై అత్యంత ప్రభావాన్ని చూపించాలి. అందుకే మేం తొలి రోజు నుంచే అందుకు తగిన బ్యాటింగ్ ఆర్డర్‌ను ఎంచుకున్నాం. ఈ ఆటను కూడా మేం అదే విధంగా ఆడాలనుకుంటున్నాం.టీ20ల్లో మేం సగటు, స్ట్రైక్రేట్‌ల గురించి ఆలోచిస్తూ ఆడాలనుకోవడం లేదు. ఏ పరిస్థితిలో ఏ ఆటగాడు ఎంత ప్రభావం చూపగలడనే దాని గురించే మేం ఆలోచిస్తున్నాం. ఇది ఈ జట్టుకు చాలా ముఖ్యమైనది. నా అభిప్రాయం ప్రకారం కాలంతో పాటు టీ20 క్రికెట్ మారుతుంది. కోచ్‌లు మారకపోతే ఆటలో వెనుకబడిపోతాం. టీ20 క్రికెట్‌లో మేం కాలానికి ముందే ఉండాలనుకుంటున్నాం. మా కుర్రాళ్లు ఈ ఆలోచనకు బాగా అలవాటు పడ్డారు. వారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. భారత జట్టులో అద్భుతమైన ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఈ రకమైన స్పిన్ ఆల్‌రౌండర్ల లగ్జరీ ఏ జట్లకు ఉంది. విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు పేస్ ఆల్‌రౌండర్ల లగ్జరీ మనకు దొరకదు. కానీ విదేశీ జట్లు మన దేశానికి వచ్చినప్పుడు అక్షర్, వాషింగ్టన్ సుందర్ వంటి ఆటగాళ్లు కీలకంగా మారుతారు. వారు బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేయగలరు. కేవలం బ్యాటర్‌గా కూడా జట్టులో కొనసాగగలరు. ఇది జట్టుకు కలిసొచ్చే అంశం. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్‌లో ఈ ఇద్దరూ చాలా కీలకమవుతారు. వారికి ఉన్న నైపుణ్యాలతో ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలరు.ఈ కారణంతోనే వాషింగ్టన్ సుందర్‌కు గత 7-8 నెలలుగా జట్టులో అవకాశం ఇవ్వడం జరిగింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదో స్థానంలో అక్షర్ పటేల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. బౌలింగ్‌లోనూ రాణించగలడు. పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో కూడా బౌలింగ్ చేస్తాడు. బౌలింగ్ ఆప్షన్స్ ఎక్కువగా ఉండటం ఎప్పుడూ మంచిదే. గతంలో చాలా సార్లు ఆరో బౌలింగ్ ఆప్షన్ గురించి ఎక్కువ చర్చ జరిగేది. కానీ ఇప్పుడు మాకు 7-8 బౌలింగ్ ఆప్షన్స్ ఉన్నాయి. ఇలాంటి ప్లేయర్లు ఉండటం జట్టుకు మంచిది. వారి సంఖ్య పెరుగుతూ ఉంటే భారత క్రికెట్‌కు తిరుగుండదు.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు.


# బ్లాక్‌లో కలర్‌ఫుల్‌గా ముద్దుగుమ్మ




రవితేజ హీరోగా వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే. మొదటి సినిమా కమర్షియల్‌గా డిజాస్టర్‌ను చవిచూసిన భాగ్యశ్రీ ఇండస్ట్రీలో ముందు ముందు ఆఫర్లు దక్కించుకుంటుందా అని అంతా అనుమానం వ్యక్తం చేశారు. కానీ ఈ అమ్మడికి టాలీవుడ్‌లో మంచి ఫ్యూచర్ ఉందని కొందరు మిస్టర్ బచ్చన్ విడుదలకు ముందే ఊహించారు. ఆమె లుక్ పరంగా ఆకట్టుకోవడంతో పాటు, తనలోని తెలియని ఆకర్షణతో ఇండస్ట్రీని తనవైపు తిప్పుకుంటుందని అంతా భావించారు. అన్నట్లుగానే మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా అంచనాలను తారు మారు చేసి కొత్త ఆఫర్లను సొంతం చేసుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు, నటనతోనూ మెప్పించడం ద్వారా ఈ అమ్మడికి ఇండస్ట్రీలో వరుస ఆఫర్లు తలుపు తడుతూనే ఉన్నాయి. తాజాగా మరోసారి ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ ఏడాదిలో రామ్ హీరోగా రూపొందిన ఆంధ్రా కింగ్ తాలూక సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రవితేజతో ఆ సమయంలో ఆకట్టుకున్న ఈ అమ్మడు ఇప్పుడు రామ్ కు జోడీగా కూడా చూడముచ్చటగా ఉంది అనిపించుకుంటుంది. అందుకే ఆంధ్రా కింగ్ తాలూక సినిమా తర్వాత మరిన్ని ఆఫర్లు ఈ అమ్మడు అందుకుంటుంది అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు రామ్ తో ఈ సినిమాలో నటిస్తూనే మరో వైపు తమిళ్ లో కాంతా సినిమాలో నటిస్తోంది. దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందుతున్న ఆ సినిమాలో హీరోయిన్‌గా ఈ అమ్మడు నటించడం ద్వారా అక్కడ కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, ఈ రెండు సినిమాల్లో నటనతో మెప్పిస్తే తప్పకుండా ఈ అమ్మడు పాన్ ఇండియా రేంజ్ లో వరుస విజయాలు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి.ఈ ఏడాదిలో ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి కింగ్‌డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు మరిన్ని సినిమా ఆఫర్లు వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చింది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. తాజాగా అమ్మడు షేర్ చేసిన ఈ బ్లాక్ కలర్ చీర కట్టు ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయింది. బ్లాక్ చీర కట్టులో ఈ అమ్మడు కలర్ ఫుల్‌గా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందం ఉంది కనుకే ఈ అమ్మడికి వరుస ఫ్లాప్స్ పడ్డా కూడా ఆఫర్లు వస్తున్నాయి అనేది మరికొందరి అభిప్రాయం. మొత్తానికి చీర కట్టులో ఈ అమ్మడు మరోసారి కుర్రకారు గుండెజారి గల్లంతు అయ్యేలా చేసింది అంటూ నెటిజన్స్ కామెంట్.మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీ నగర్‌లో జన్మించిన భాగ్యశ్రీ ఏడు సంవత్సరాల పాటు నైజీరియాలోని లాగోస్‌లో నివసించింది. ఆ తర్వాత ఇండియాకు తిరిగి వచ్చింది. ముంబైలో మోడలింగ్‌ను మొదలు పెట్టడం ద్వారా ఇండస్ట్రీలోకి రావడానికి అడుగులు వేసింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. మొదటి సారిగా హిందీలో ఈ అమ్మడికి యారియన్ 2 సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా పెద్దగా ఆడకున్నా కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత మరో హిందీ మూవీ చందు ఛాంపియన్ లోనూ ఈమె నటించింది. ఆ సినిమా సైతం ఈమెకు నటిగా గుర్తింపు తెచ్చి పెట్టింది. కానీ హిందీ ఇండస్ట్రీ ఈమెను పెద్దగా పట్టించుకోలేదు. దాంతో సౌత్ వైపు ఈ అమ్మడి చూపు పడింది. లక్కీగా రవితేజకు జోడీగా మిస్టర్ బచ్చన్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది.

# రవితేజ ఈసారి రిస్క్ చేయకపోవడమే బెటర్

సినీ ఇండస్ట్రీలో సంక్రాంతి సీజన్ ను చాలా పెద్ద సీజన్ గా భావిస్తారనే సంగతి తెలిసిందే. ఈ సీజన్ లో తమ సినిమాలను రిలీజ్ చేసి, ఫ్యామిలీలను మొత్తం థియేటర్లకు రప్పించి మంచి కలెక్షన్లు అందుకోవచ్చనే ఉద్దేశంతో పెద్ద సినిమాల మేకర్స్ ఎక్కువగా సంక్రాంతి సీజన్ పై కన్నేస్తారు. సంక్రాంతి సీజన్ లో వచ్చిన సినిమాలకు పాజిటివ్ టాక్ వస్తే కలెక్షన్లు ఏ రేంజ్ లో ఉంటాయో ఇప్పటికే ఎన్నో సినిమాలు ప్రూవ్ చేశాయి కూడా.అందుకే భారీ సినిమాల నుంచి చిన్న, మధ్య తరహా సినిమాల వరకు ఈ సీజన్ లో తమ సినిమాలను రిలీజ్ చేసి ఆ అడ్వాంటేజ్ ను క్యాష్ చేసుకోవాలనుకుంటారు. ఈ నేపథ్యంలోనే 2026 సంక్రాంతికి పలు సినిమాలు షెడ్యూల్ అయ్యాయి. ప్రభాస్ రాజా సాబ్, చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారీతో పాటూ కోలీవుడ్ నుంచి విజయ్ జననాయగన్, శివ కార్తికేయన్ పరాశక్తి రేసులో ఉన్నాయి.అయితే వీటన్నింటిలో ఏ సినిమాకు ఉండే క్రేజ్ వాటికుండగా, వీరందరిలో సంక్రాంతికి తన సినిమాను రిలీజ్ చేయాలని డిసైడ్ అయి రిస్క్ చేస్తుంది మాత్రం రవితేజ అనే చెప్పాలి. దానికి కారణాలు లేకపోలేదు. ఒకప్పుడు నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు మినిమం లాభాలను ఇచ్చే హీరోగా పేరున్న మాస్ మహారాజా రవితేజ గత కొన్ని సినిమాలుగా ఫ్లాపుల్లో ఉన్నారు. సరైన స్క్రిప్ట్ సెలెక్షన్ లేకపోవడంతో అతని సినిమాలు ఫస్ట్ షో తోనే డిజాస్టర్ టాక్ ను తెచ్చుకుంటున్నాయి. ఈ కారణంతో రవితేజ తన సొంత ఫ్యాన్స్ నుంచి కూడా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇలాంటి టైమ్ లో రవితేజ తన తర్వాతి సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రవితేజ తన నెక్ట్స్ మూవీ భర్త మహాశయులకు విజ్ఞప్తిని కిషోర్ తిరుమలతో చేస్తుండగా, ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. రీసెంట్ గా ఈ మూవీ నుంచి రిలీజైన గ్లింప్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకోవడంతో పాటూ ఈ సినిమా రవితేజకు కచ్చితంగా కంబ్యాక్ ఇస్తుందని, అన్ని వర్గాల ఆడియన్స్ ను అలరిస్తుందని అందరూ నమ్ముతున్నారు.అయితే ఈ సినిమా ఆడియన్స్ ను బాగా ఎంటర్టైన్ చేస్తుందని అందరూ నమ్ముతున్నప్పటికీ, సంక్రాంతి భారీ పోటీలో రిలీజ్ చేస్తే ఆ టైమ్ లో థియేటర్లతో పాటూ కలెక్షన్లు కూడా మిగిలిన వారికి షేర్ అయ్యే ప్రమాదముందని, అందుకే సోలోగా రావడమో లేదా కాస్త తక్కువ పోటీలోనో సినిమాను రిలీజ్ చేసుకోవడం మంచిదని పలువురు చిత్ర యూనిట్ కు సూచిస్తున్నారు. రవితేజ సినిమాకు ఎంత పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినా, అదే సీజన్ లో రిలీజైన మరోసినిమాకు మంచి రెస్పాన్స్ వస్తే అక్కడ కూడా ఆడియన్స్ షేర్ అవుతారు. ప్రస్తుతం రవితేజ బ్యాడ్ ఫేజ్ లో ఉన్న కారణంతో ఈ సినిమాను భారీ పోటీతో కాకుండా పోటీ తక్కువ ఉన్న సీజన్ లో రిలీజ్ చేస్తే అది మాస్ మహారాజా కెరీర్ కు చాలా ఉపయోగపడుతుందని అందరూ భావిస్తున్నారు. మరి ఇవన్నీ ఆలోచించుకుని మేకర్స్ ఏమైనా తమ నిర్ణయాన్ని మార్చుకుంటారేమో చూడాలి.



# కాంతార రుక్మిణి మళ్ళీ ట్రెండింగ్.. ఎందుకంటే..?



కన్నడ భామ రుక్మిణి వసంత్ కి లక్కు మామూలుగా లేదని చెప్పొచ్చు. ఎందుకంటే ప్రస్తుతం సౌత్ లో కాదు కాదు నేషనల్ వైడ్ గా అమ్మడు మరోసారి ట్రెండింగ్ లో ఉంది. సప్త సాగరాలు దాటి సినిమాలో ప్రియ పాత్రలో ప్రేక్షకుల మనసులు దోచేసింది రుక్మిణి. ఆ సినిమాలో ఆమె కోజప్ షాట్స్ ని చాలా పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆ సినిమాతో పాపులర్ అయిన రుక్మిణి తమిళంలో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే రీసెంట్ గా వచ్చిన కాంతారా చాప్టర్ 1 లో కనకావతి రోల్ లో అదరగొట్టేసింది రుక్మిణి.కాంతారా చాప్టర్ 1 బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంలో రిషబ్ శెట్టి యాక్టింగ్ ఎంత ఇంప్రెస్ చేసింది కనకావతి రోల్ లో రుక్మిణి వసంత్ కూడా అదే రేంజ్ లో ఇంప్రెస్ చేసింది. రుక్మిణి వసంత్ ఫ్యాన్స్ కి అయితే కాంతారా లో ఆమె లుక్స్ మైండ్ లో నుంచి పోవట్లేదు అనే రేంజ్ లో ఇంపాక్ట్ చూపించింది. కాంతారా 1 థియేట్రికల్ రన్ నడుస్తున్న రోజులు రుక్మిణి వసంత్ సోషల్ మీడియాని ఊపేసింది. సినిమాలో ఆమె లుక్స్ అయితే వర్ణించడానికి మాటల్లేవ్ అనేలా ఉన్నాయని డిస్కస్ చేశారు.ఇక ఇప్పుడు మళ్లీ కాంతారా చాప్టర్ 1 లో రుక్మిణి రోల్ గురించి ఆమె లుక్స్ గురించి సోషల్ మీడియాలో మరోసారి హడావిడి చేస్తున్నారు. కాంతారా చాప్టర్ 1 సినిమా ఈమధ్యనే ఓటీటీ రిలీజైంది. అమెజాన్ ప్రైమ్ లో సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోస్ లో రిలీజైన కాంతారా 1 మళ్లీ వార్తల్లో నిలుస్తుంది. రిషబ్ యాక్టింగ్ గురించి అతని టేకింగ్ అదే డైరెక్షన్ గురించి సూపర్ అనేస్తున్నారు ఆడియన్స్. ఇక అదే క్రమంలో హీరోయిన్ రుక్మిణి వసంత్ గురించి కూడా మళ్లీ ట్రెండింగ్ చేస్తున్నారు.కాంతారా 1 లో రుక్మిణి తప్ప మరో హీరోయిన్ ని ఊహించలేకపోతున్నాం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా రుక్మిణి వసంత్ కి కాంతారా మంచి క్రేజ్ ఏర్పడేలా చేసింది. ఆమె మీద ఉన్న అంచనాలకు చేస్తున్న పాత్రలు తోడై అమ్మడికి విపరీతమైన ఫాలోయింగ్ తెస్తున్నాయి. ఐతే రుక్మిణి వసంత్ నెక్ట్స్ ఎన్టీఆర్ డ్రాగన్ లో హీరోయిన్ గా నటిస్తుంది. తెలుగులో స్ట్రైట్ గా నిఖిల్ తో ఒక సినిమా చేసింది రుక్మిణి. కానీ దాన్ని ఎవరు పట్టించుకోలేదు. కానీ కాంతారా 1 ఇచ్చిన క్రేజ్ తో తప్పకుండా రుక్మిణి చేసే ప్రతి సినిమా మంచి స్కోప్ దొరికే ఛాన్స్ ఉంటుంది. కొందరైతే నేషనల్ క్రష్ ట్యాగ్ ని రష్మిక నుంచి రుక్మిణికి ఇచ్చేయాలని కోరుతున్నారు. మరి ఈ సరికొత్త నేషనల్ క్రష్ ఎలాంటి పాత్రలు, సినిమాలు చేసి మెప్పిస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM